www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 93   సోమవారం, ఆగస్టు 17, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# మాది సామాజిక న్యాయం

● వాళ్లు రక్తపిశాచులు...సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు ● కేసీఆర్‌ను సైతం తీసుకురావాలని కేటీఆర్, హరీశ్‌లకు విజ్ఞప్తి ● ఆయన విలువైన సూచనలిస్తే రాష్ట్రానికి ఉపయోగం ● నా లెక్కలన్నీ పక్కా చెబుతాను..ఎవరి పాలనేంటో అక్కడే తేల్చుకుందాం ● పరకాల సభలో సీఎం రేవంత్‌రెడ్డి..ములుగు జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవం



**వరంగల్, ఆగస్టు 16:** 'మాజీ సీఎం కేసీఆర్‌ది కుటుంబ న్యాయం.. తమది, తమ పార్టీది సామాజిక న్యాయం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో వాళ్ల కుటుంబ సభ్యులకు పదవులిస్తే.. తాము మాత్రం సామాజిక సూత్రాన్ని పాటించామని తెలిపారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ములుగు, పరకాల నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ్షలు చేశారు. సాయంత్రం పరకాలలో జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ శాసనసభకు రాకుండా కేసీఆర్ ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడాన్ని తప్పుబట్టారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ములుగు, పరకాల నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్ర మాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సాయంత్రం పరకాలలో జరిగిన బహిరంగ సభలో మిగతా2లో...



## ఘనంగా జనని-సూర్యతేజ వివాహం..

● సతీసమేతంగా హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు..

● ఆనందంతో ఏడ్చేసిన బండ్ల గణేశ్

**హైదరాబాద్,ఆగస్టు 16:** ప్రముఖ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ ఇంట పెళ్లి బాజాలు మోగాయి. ఆయన కుమార్తె జనని వివాహం ఆదివారం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సూర్య తేజతో ఆమె ఏడడుగులు వేశారు. ఈ వివాహ వేడుకకు రాజకీయ, సినీ రంగాలకు చెందిన అగ్ర ప్రముఖులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నగరంలోని జేఆర్సీ కన్వెన్షన్ మిగతా2లో...




## నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు..

- సభకు రావాలని వైసీపీ ఎమ్మెల్యేలకు స్పీకర్ పిలుపు

**అమరావతి : ఆగస్టు 16:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. నాలుగురోజుల పాటు జరుగనున్న అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కూటమికి చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశానికి

మిగతా2లో...

# రష్యాతో బలపడుతున్న సంబంధాలు

- పుతిన్‌కు ఉత్తర కొరియా అధినేత కిమ్ సందేశం



**ప్యాంగ్యాంగ్ ఆగస్టు 16:** రష్యాతో సంబంధాలు మరింత బలపడుతున్నాయని ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ లంగిపోయిన కారణంగా వలస పాలన నుంచి ఉత్తర కొరియా స్వాతంత్ర్యం పొందిన సంగతి తెలిసిందే. జపాన్ లంగుబాటుకు గుర్తుగా జరిగిన 81వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కిమ్‌కు అభినందనలు తెలుపుతూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శనివారం ఓ సందేశం పంపారు.దీనికి కిమ్ సమాధానం ఇస్తూ సోవియట్ సైనికులు జపాన్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నప్పుడు స్నేహబంధం ఏర్పడిందని, అది మరింత

మిగతా2లో...



## 'కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్' రద్దుపై నేడు నిరసనలు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్ ఆగస్టు 16:** కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిగా రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మిగతా2లో...



## ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే లక్ష్యం

తెలంగాణ ఆడబిడ్డ అంటూ సీఎం రేవంత్‌రెడ్డి కితాబు

మహిళా సంఘాలతో సీఎం ముచ్చట.. వాటర్ ప్లాంట్ ప్రారంభం

పోరాటాల ఫలితమే ములుగు జిల్లా : మంత్రి దనసరి సీతక్క

మేడారంలో ముఖ్యమంత్రి ముమ్మర పర్యటన

**ములుగు, ఆగస్టు 16:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలో పర్యటించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ములుగు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మేడారంలో గిరిజన పూజారులు మిగతా2లో...

## నేడు సర్ ముసాయిదా విడుదల

- సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల



**హైదరాబాద్, ఆగస్టు 16:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో భాగంగా సోమవారం ముసాయిదా ఓటర్ జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లుకు గాను 2,64,87,214 మంది మిగతా2లో...

## రాష్ట్రంలో మంచి స్కూళ్లు, కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయలేదు? బండి



**హైదరాబాద్, ఆగస్టు 16:** భారత్ లో మంచి కాలేజీలే లేవని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు? అని రాష్ట్రంలో మంచి స్కూళ్లు, కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయలేదు? అని ప్రశ్నించారు. కెటిఆర్ వ్యాఖ్యలపై బండి సంజయ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల పాటు సరిపడా టీచర్లను నియమిం చలేదు? అని పదేళ్ల పాటు యూని వర్సిటీల్లో ఖాళీలను ఎందుకు భర్తీ చేయలేదు? అని బండి ప్రశ్నించారు. స్కూళ్లు బాగాలేవని కొన్నాళ్ల క్రితం మాజీ సిఎం కెసిఆర్ మనవడు చెప్పాడని, కాలేజీలు బాగా లేదని ఇప్పుడు కెసిఆర్ మనవరాలు చెప్తోందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

## తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేపట్టింది: పొన్నం



**హైదరాబాద్, ఆగస్టు 16:** దేశవ్యాప్త కులగణనపై కేంద్రం మోసం చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. తాము ఇది చేశామని చెప్పుకోవడానికి బిఆర్ఎస్ పార్టీకి ఏమీ లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జనగననపై కేంద్రం విడుదల చేసిన ప్రశ్నావళిలో బిసిల ప్రస్తావన లేదని, జనగణన పత్రంలో 40 ప్రశ్నలలో ఎస్సీ, ఎస్టీల ప్రస్తావన మాత్రమే ఉందని పొన్నం తెలియజేశారు. తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేపట్టిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లలో 50 శాతం సీలింగ్ ఎత్తివేసి ఒబిసిలకు న్యాయం చేయాలని, ప్రధాని నరేంద్ర మోడీ అప్పుడు ప్రకటన చేశారని, లెక్కల సేకరణకు వచ్చేసరికి విస్మరించారని పొన్నం విమర్శించారు. జనగణనపై కేంద్రం ఇచ్చిన సర్క్యులర్ ను సవరించాలని, దేశంలో

మిగతా2లో...

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# మాది సామాజిక న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం మాట్లాడుతూ శాసనసభకు రాకుండా కేసీఆర్ ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడాన్ని తప్పుబట్టారు. కేసీఆర్ తన కొడుకు, అల్లుడికి మంత్రి పదవులు ఇచ్చుకున్నాడని గుర్తు చేశారు. కానీ.! తాను మాత్రం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆడబిడ్డలైన సీతక్క, కొండా సురేఖలను మంత్రిపదవుల్లో కూర్చోబెట్టామని తెలిపారు. కేసీఆర్ ఎర్రబెల్లికి మినిస్టర్ పదవి ఇస్తే.. తాను దళితుడైన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ని మంత్రిని చేశానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కల్వకుంట్ల కవితను ఎంపీ చేస్తే తాను మాత్రం ఎస్సీ ఆడబిడ్డ అయిన కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపానని వివరించారు. యశస్విని ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపానని తెలిపారు. కేసీఆర్ తన సడ్డకుని కొడుకు సంతోష్‌రావును ఎంపీ చేస్తే తాము మిత్ర ధర్మం పాటించి వేం నరేందర్‌రెడ్డిని రాజ్యసభకు పంపామని తెలిపారు. ఉద్యమకారుడైన కోదండరామ్‌కి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందన్నారు. కేసీఆర్ మాత్రం తన కొడుక్కి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌కు తాము బీసీ బిడ్డ అయిన మహేశ్‌కుమార్ గౌడ్‌ను రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చి గౌరవించామని అన్నారు. ఈ రకంగా కేసీఆర్ హయాంలో ఆయన కుటుంబానికే న్యాయం జరిగితే తమ పార్టీ హయాంలో సబ్బండ వర్గాలకు అన్ని రకాలుగా న్యాయం జరుగుతుందని సీఎం వివరించారు. **సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు..** అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని కేటీఆర్, హరీశ్‌రావు పదే పదే అడుగుతున్నారని, రాష్ట్ర అభివృద్ధిపై సెప్టెంబర్ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తేల్చుకుందా మని బీఆర్ఎస్ పార్టీకి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. నా లెక్కలన్నీ పక్కా చెబుతానని, సుమారు ఈ మూడేండ్ల పాలనలో మేం చేసిన అభివృద్ధిని, మీరు చేయలేని పనులను పూర్తిస్థాయిలో చర్చిద్దా మన్నారు. ఈ సమావేశాలకు కేటీఆర్, హరీశ్‌రావులే కాకుండా కేసీఆర్ ను సైతం తీసుకురావాలని కోరారు. ఆయన సలహాలు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడతాయని అన్నారు. కేసీఆర్ నాకు రాష్ట్రాన్ని అప్పగించిన సమయంలో 8లక్షల11వేల కోట్ల అప్పులను అప్పగించారని అన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రంపై రూ.6500కోట్ల అప్పుల భారమే ఉండేదని, కేసీఆర్ అధికారంలోకి వచ్చాక 8లక్షల11వేల కోట్లకు అప్పులు పెరిగాయన్నారు. లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తామని కేసీఆర్ రైతులను మోసం చేశారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 25లక్షల మంది రైతులకు 2లక్షల రుణమాఫీలో భాగంగా 25వేలా 617కోట్లను రైతుల ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేశామన్నారు. రూ.36వేల కోట్ల నిధులను రైతుభరోసాకు ఇచ్చామన్నారు. ఉచిత విద్యుత్ కోసం రూ.30వేల కోట్లను రైతుల ప్రయోజనార్థం ఖర్చు పెడుతున్నామన్నారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలనే లక్ష్యంతో పెట్రోల్ పంపులు, సోలార్ ప్లాంట్స్, ఆర్టీసీ బస్సులకు యజమానులుగా చేసిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. **కేసీఆర్ ధృతరాష్ట్రుడా ?** కేసీఆర్ బిడ్డ కవితకు ఆస్తిలో భాగం ఇవ్వాల్సి వస్తుందని కర్కోటకుడైన అన్న కేటీఆర్ కవితను మెడలు పట్టి బయటకు నెట్టారని, దీన్ని సరిదిద్దాల్సిన కన్నతండ్రి కేసీఆర్ ధృతరాష్ట్రుడిగా ప్రేక్షకపాత్ర వహించారని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఇచ్చిన బతుకమ్మ చీరెలను ఎన్నడన్న కట్టుకున్నారా..చేండ్లలో అడవి పందులను బయపెట్టడానికి ఆ చీరెలను కట్టారని, కానీ మేము ఇచ్చిన పాలపిట్ట చీరెలు కట్టుకుని వచ్చిన మహిళలకు అన్నగా నేను ఎంతో సంతోష పడుతున్నానని అన్నారు. **నిరుద్యోగులు రెచ్చిపోవ్వొదు** నిరుద్యోగులు రెచ్చగొడితే రెచ్చిపోవద్దని సీఎం రేవంత్‌రెడ్డి హితవు పలికారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇప్పటి వరకు 70వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ కూడా వేశామన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో గరిష్ట వయోపరిమితిని కూడా పెంచామని, ఈ విషయాన్ని నిరుద్యోగులు గ్రహించాలని కోరారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం నియమాకాలు చేయలేదన్నారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి 1200మంది యువకులు ఆత్మహత్యలు చేసుకోవడానికి కారకులయ్యారని అన్నారు. రెచ్చగొట్టాలి...మంది పిల్లలను చంపగొట్టాలనే విధంగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరించారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఇటీవల బీఆర్ఎస్ నేతలు రక్తదాన శిబిరం నిర్వహించారని, ఇందులో కేసీఆర్ గానీ, అతని కుటుంబ సభ్యులు ఎవరూ రక్తదానం చేయలేదన్నారు. కార్యకర్తలు మాత్రం రక్తదానం చేశారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు రక్త పిశాచాలుగా మారారని, హరీశ్‌రావు, కేటీఆర్,ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్‌రావు, సంతోష్‌రావులు ఎందుకు రక్తదానం చేయలేదని ప్రశ్నించారు. కాకలు తీరిన నాయకుడని చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్‌రావును చిన్న అమ్మాయి యశస్విని 50వేల మెజార్టీతో ఓడించి బండకేసి కొట్టిందన్నారు. ఇది నా విజయమో.. యశస్విని విజయమో కాదని, ఇది ప్రజల విజయమని అన్నారు. రైతు, మహిళల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తున్నామని, నిండు మనస్సుతో 2029లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. **హైదరాబాద్ తర్వాత వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం కృషి : మంత్రి పొంగులేటి** మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. రూ.300కోట్లకు పైగా ఖర్చు పెట్టి మామునూరులో భూసేకరణ చేసి ఆ భూమిని ఎయిర్‌ఫోర్ట్ అథార్టీ ఆఫ్ ఇండియాకు అందించినట్లు తెలిపారు. రానున్న రెండేండ్లలో ఎయిర్‌ఫోర్ట్ నిర్మాణం పూర్తి చేసి విమానాలు తిరిగేలా చేస్తామన్నారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందన్నారు.

# ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సాంప్రదాయ డోలు వాయిద్యాల నడుమ సీఎంకు ఘన స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ గద్దెలను దర్శించుకున్న ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించి మొక్కులో భాగంగా నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన 24 మంది వితంతువులు, ఒంటరి మహిళలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,016 చొప్పున చేయూత సామాజిక భద్రత పింఛన్ చెక్కులను సీఎం స్వయంగా అందజేశారు. మేడారానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ములుగు వేదికగా రాష్ట్రవ్యాప్తంగా రూ.16,007 కోట్లతో చేపట్టనున్న గ్రామీణ రహదారుల అభివృద్ధి పైలాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. దీని ద్వారా రాష్ట్రంలోని 2,145 రహదారులు (మొత్తం 7,448 కి.మీ) అభివృద్ధి చెందనున్నాయి. ములుగు జిల్లా కలెక్టరేట్ సముదాయ ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. మేడారం సమ్మక్క -సారలమ్మ దేవాలయాన్ని రామప్ప, వేయి స్తంభాల గుడి తరహాలో అద్భుతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మల్లూరు నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి త్వరలో ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. జంపన్న వాగుపై చెక్‌డ్యామ్‌లు, స్నాన ఘట్టాల నిర్మాణం చేపట్టి సమగ్ర అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి కల్పించేందుకు జర్మన్, జపనీస్, కొరియన్ వంటి విదేశీ భాషల్లో ఉచిత శిక్షణ అందించడంతో పాటు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. **తెలంగాణ ఆడబిడ్డ అంటూ సీఎం కితాబు** ములుగు కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్కపై ప్రశంసల జల్లు కురిపించారు. “తెలంగాణ ఆడబిడ్డ” అయిన సీతక్క ములుగు అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారంటూ ఆమె పనితీరును సీఎం ప్రత్యేకంగా కొనియాడారు. **ప్రజా ప్రభుత్వంలోనే అభివృద్ధి గత పాలకులపై మంత్రి సీతక్క విమర్శలు** గత పాలకులు ఎన్నికల సమయంలో కేవలం శంకుస్థాపనలు చేసి, ఆ తర్వాత నిధులు కేటాయించకుండా పనులను నిలిపివేశారని మంత్రి సీతక్క మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నిలిచిపోయిన పనులను మళ్లీ ముందుకు తీసుకువెళు న్నామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మవద్దని మంత్రి సీతక్క కోరారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి, స్వర్గీయ నల్లెల్ల కుమారస్వామి చేసిన పోరాటాల ఫలితంగానే ములుగు జిల్లా ఏర్పాటయిందని సీతక్క గుర్తుచేశారు. నేడు అదే జిల్లాను వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసే బాధ్యతను సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారన్నారు.

# లెబనాన్‌పై ఇజ్రాయిల్ భీకర దాడులు

### వైమానిక దాడుల్లో 11 మంది మృతి

### హిజ్బుల్లా దాడులకు ప్రతీకారంగా దాడులు

### లెబనాన్‌కు అండగా ఉంటామన్న ఇరాన్

**నబాటిహ్ ,ఆగస్టు 16:** లెబనాన్‌పై ఇజ్రాయిల్ సైన్యం విరుచుకుపడింది. దక్షిణ లెబనాన్‌లోని వివిధ ప్రాంతాలపై భీకర వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 11 మంది మృతిచెందారు. మరో 19 మంది తీవ్రంగా గాయపడ్డారు. చనిపోయిన వారిలో ముగ్గురు చిన్నారులు ఉన్నట్టు అధికారులు తెలిపారు. హిజ్బుల్లా జరిపిన దాడుల్లో తమ దేశానికి చెందిన ముగ్గురు సైనికులు గాయపడినట్టు ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకటించిన లెబనాన్‌లోని నబాటిహ్ జిల్లాలో గల అన్సార్, డెయిర్ ఎజ్-జహ్రానీ ప్రాంతాలను ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు లక్ష్యంగా చేసుకుని శనివారం తెల్లవారుజామున విరుచుకు పడ్డాయి. అన్సార్‌లో ఒక నివాస గృహంపై జరిపిన క్షిపణి దాడిలో ముగ్గురు చిన్నారులతో సహా ఏడుగురు



అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు. అలాగే డెయిర్ ఎజ్-జహ్రానీలో జరిగిన మరో వైమానిక దాడిలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. 17 మంది తీవ్రంగా గాయపడినట్లు అంతర్జాతీయ మీడియా రాసుకొచ్చింది. లెబనాన్‌పై దాడులతో పాటు పౌరులు మృతి చెందిన విషయాన్ని ఇజ్రాయిల్ సైన్యం ధ్రువీకరించింది. అయితే, హిజ్బుల్లానే ఉద్దేశపూర్వకంగా ఆ సైనిక శిబిరాల్లో పౌరులను ఉంచిందని ఐడీఎఫ్ ఆరోపించింది. మృతి చెందిన మహిళలు, పిల్లలు ఒక సీనియర్ హిజ్బుల్లా కమాండర్ కుటుంబ సభ్యులని ఇజ్రాయిల్ మీడియా పేర్కొంది.

## ఘనంగా జనని-సూర్యతేజ వివాహం..

(మొదటి పేజీ తరువాయి)

సెంటర్‌లో జరిగిన ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి విచ్చేశారు.వారు నూతన వధూవరులు జనని, సూర్య తేజ వద్దకు వెళ్లి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ, బండ్ల గణేశ్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, తన కుమార్తె పెళ్లి వేడుకకు చంద్రబాబు సతీసమేతంగా రావడం పట్ల బండ్ల గణేశ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఓ దశలో ఏడ్చేశారు. దాంతో పక్కనే ఉన్న సీనియర్ నటుడు బ్రహ్మజీ ఆయనను ఊరడించారు. కాగా, వరుడు సూర్యతేజ సీఎం చంద్రబాబు- నారా భువనేశ్వరిల చేతులమీదుగా తాళి అందుకుని వధువు మెడలో మంగళసూత్రధారణ చేయడం విశేషం. బండ్ల గణేశ్ కు సినీ, రాజకీయ రంగాల్లో మంచి సంబంధాలు ఉన్న నేపథ్యంలో, ఈ వివాహ వేడుకకు ఇరు రంగాలకు చెందిన నాయకులు, నటీనటులు, నిర్మాతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారి రాకతో వివాహ ప్రాంగణం సందడిగా మారింది. అతిథులను బండ్ల గణేశ్ దంపతులు సాదరంగా ఆహ్వానించి, వారి బాగోగులు చూసుకున్నారు. ఈ వివాహ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు..

(మొదటి పేజీ తరువాయి)

రానుండగా వైసీపీ పార్టీ ఎలాంటి నిర్ణయం ఇంకా తీసుకోలేదు.ఈ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరోసారి వైసీపీ ఎమ్మెల్యేలకు సూచించారు. జగన్ అసెంబ్లీకి వస్తే డీఎస్సీతో సహా పలు అంశాలపై మంత్రులతో సమాధానాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని వెల్లడించారు. అర్హత లేకుండా ప్రతిపక్ష హోదా ఇవ్వలేనని స్పష్టం చేశారు.

## రష్యాతో బలపడుతున్న సంబంధాలు

(మొదటి పేజీ తరువాయి)

బలపడి అన్ని రంగాలలో సహకారం కొనసాగుతోందని తెలిపారు. న్యాయం కోసం సాగించిన ఉమ్మడి పోరాట చరిత్రను, స్నేహబంధం యొక్క విలువైన సంప్రదాయాలను ముందుకు తీసుకుపోయిన ద్వైపాక్షిక సంబంధాల భవిష్యత్తుపై ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.విమోచన వార్షికోత్సవం సందర్భంగా సద్భావనా పర్యటన కోసం రష్యా నౌక ‘పల్లాడా’ ఉత్తర కొరియాలోని వాన్సాన్ ఓడరేవుకు చేరుకుంది. ఉత్తర కొరియా ప్రాంతీయ అధికారులు, రష్యా రాయబార కార్యాలయ సిబ్బంది ఆ నౌకకు స్వాగతం పలికారు. ఇదిలావుండగా శాంతియుత సహజీవనం కోసం ఉత్తర కొరియాతో చర్చలు జరపాల్సిన అవసరం ఉన్నదని దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ అభిప్రాయపడ్డారు.ఘర్షణల నివారణకు ఉభయ కొరియాల మధ్య రక్షణ చర్యలు అవసరమని సియోల్ విమోచనా దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన అన్నారు. అయితే లీ అభిప్రాయంతో ఉత్తర కొరియా ఏకీభవించలేదు. అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాలు తనను రెచ్చగొట్టేందుకు ఉద్దేశించినవేనని విమర్శించింది.

## ‘కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్’ రద్దుపై నేడు నిరసనలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర జనరల్ బాడీ సభ్యులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కేవలం ఒక సంక్షేమ పథకం మాత్రమే కాదనీ, తెలంగాణ పేద కుటుంబాల ఆడబిడ్డల ఆత్మగౌరవమని పేర్కొన్నారు. 2014 అక్టోబర్ 2న ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి బీఆర్ఎస్ హయాంలో 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందిందన్నారు. కోవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలోనూ పథకాన్ని ఆపలేదని గుర్తు చేశారు. కల్యాణలక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. నాలుగుసార్లు గడువిచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతోనే కోర్టులో కౌంటర్ దాఖలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని ప్రజలకు తెలియజేసేందుకే నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీలు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని ఆందోళనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నేడు సర్ ముసాయిదా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి నిర్దేశిత గడువు ఆగస్టు 10 వరకు ఎన్నికల సంఘానికి అందజేశారు. అందులో 2002 సర్‌తో మ్యాపింగ్ కాని 89.88 లక్షల మంది, పేరు, ఇంటి పేరు, ఇతర తేడాలతో పాటు సరైన పత్రాలు అందజేయని దాదాపు 50 లక్షల మంది ఓటర్లు కూడా ఉన్నారు. జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు ఎన్యూమరేషన్ల పంపిణీ, వాటి స్వీకరణ అనంతరం మొత్తం 73,39,234 ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. అందులో మరణించిన వారు 9,22,230, శాశ్వతంగా వలస వెళ్లిన వారు 45,18,961, ఆచూకీ లభించని ఓటర్లు 11,25,546, ఇప్పటికే ఎన్‌రోల్ అయిన ఓటర్లు 6,70,203, ఇతరులు 1,02,294 మంది ఉన్నారు. నేటి నుంచి సెప్టెంబర్ 16 వరకు నెల రోజుల పాటు అభ్యంతరాలను స్వీకరిస్తారు. అక్టోబర్ 15 వరకు ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి, 19న తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది.

### తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేపట్టింది: పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

బిసిల జనాభా ఎంత ఉందో తెలుసుకునే ప్రశ్నను ఉంచాలని సూచించారు. దేశంలో ఎవరి జనాభా ఎంత ఉందో తెలిస్తేనే న్యాయం జరుగుతుందని, బిసి అయిన కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా స్పందించకపోవడం బాధాకరం అని పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

## ఏపీలో ఘోర ప్రమాదం..

### - కాలువలోకి దూసుకెళ్లిన కారు, ముగ్గురు మృతి, మరో ఇద్దరు గల్లంతు

**అమరావతి ఆగస్టు 16:** ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం ఐతంపూడిలాకుల వద్ద విషాదం చోటు చేసుకుంది.ఓగిడి నుంచి తూర్పుగోదావరి జిల్లాలోని పెరవలిలో పెళ్లికి వెళ్లి వస్తుండగా నరసాపురం ప్రమాదవశాత్తు కారు కాల్వలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు గల్లంతయ్యారు.వీరిలో లక్ష్మీభాను (18), నాగిరెడ్డి (18), వీరమల్లుకలసాయి (19) మృతదేహాలు లభ్యం కాగా మరో ఇద్దరు రాజారాం ( 17 ) , సాయిసూర్య(19) గల్లంతయ్యారు. వీరి కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు. ఈ ప్రమాదం నుంచి ఒక యువకుడు సురక్షితంగా బయటపడ్డాడు.

ఘటనపై ఏపీ మంత్రులు కొలుసు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గల్లంతైన ఇద్దరి కోసం గాలింపు ముమ్మరం చేయాలని జిల్లా పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.**మరో ఘటనలో ఇద్దరు ..** పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం వేంద్ర కాలువలో ఈతకు దిగి మరో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి చెందారు. మృతులు భీమవరం, పార్వతీపురం మండల వాసులుగా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు.

- సమన్వయంతో విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి అభినందనలు.
- జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు.

**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 16(పీపుల్స్ న్యూస్)**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ములుగు జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆదివారం మేడారం నుంచి ములుగు వరకు నిర్వహించిన ముఖ్యమంత్రి పర్యటనలో వివిధ కార్యక్రమాలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించారని కలెక్టర్ పేర్కొన్నారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మేడారంలో సమ్మక్క--సారలమ్మ వనదేవతల దర్శనం, ప్రత్యేక పూజలు, చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీతో పాటు ములుగులో గ్రామీణ



రహదారుల అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం, నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, తెలంగాణ తల్లి విగ్రహం ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన అధికారులను అభినందించారు.పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఐటీడీఏ, వైద్య ఆరోగ్య, విద్యుత్, అగ్నిమాపక, ఆర్అండ్బీ, మిషన్ భగీరథ, మున్సిపల్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని తెలిపారు.అదేవిధంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరవేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, కార్యక్రమాల నిర్వహణకు సహకరించిన ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ వర్గాల ప్రతినిధులు, జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అందరి సమిష్టి కృషి, సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతమైందని, విధుల్లో పాల్గొన్న ప్రతి అధికారి, ఉద్యోగి, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

# నేటి నుండి మండలంలో ప్రజావాణి...!

- వివిధ శాఖ అధికారులు హాజరు కావాలి...!!
- నోడల్ అధికారి ఎంపీడీవో లావణ్య...!!!




**జనగామ/ బచ్చన్నపేట, ఆగస్టు 16**
ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మండల స్థాయిలో సోమవారం నుండి ప్రారంభమవుతున్నట్లు. నోడల్ అధికారి ఎంపీడీవో లావణ్య తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అర్జిదారుల దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలోని పలు శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపీడీవో లావణ్య తెలిపారు. దరఖాస్తుదారుడు దరఖాస్తు కాగితంతో పాటు జిరాక్స్ ను వెంట తెచ్చుకోవాలని కోరారు. ప్రతి దరఖాస్తును నమోదు చేసుకొని పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు (ఎంపీడీవో) నోడల్ అధికారి లావణ్య మండల ప్రజలకు తెలిపారు.

# మేడారం క్షేత్రంలో సీఎం పర్యటన

- దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఎక్కడ?
- ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అంతర్గత కక్షలా? బిసి మంత్రికి జరిగిన ఘోర అవమానమా?
- తీవ్రంగా ధ్వజమెత్తిన ములుగు జిల్లా నాయకులు తాడూరి రఘు




**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 16 (పీపుల్స్ న్యూస్) తాడ్వాయి / మేడారం**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం సమ్మక్క-సారలమ్మ పర్యటన కాంగ్రెస్ పార్టీలోని తీవ్ర అంతర్గత విభేదాలను, ప్రోటోకాల్ రాక్షస క్రీడను బట్టబయలు చేసిందని ములుగు జిల్లా బీఆర్ఎస్/టిఆర్ఎస్ నాయకులు తాడూరి రఘు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అత్యంత పవిత్రమైన మేడారం క్షేత్రానికి సీఎం విచ్చేసిన వేళ, స్వయంగా దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని పక్కన పెట్టడం వెనుక ఉన్న రాజకీయ కుట్ర ఏమిటో సమాజానికి చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తాడూరి రఘు గారు ఘాటుగా మాట్లాడుతూ.. "సమ్మక్క-సారలమ్మ నిలయమైన మేడారం క్షేత్రం దేవదాయ శాఖ పరిధిలోకి వస్తుంది. అలాంటి చోట ముఖ్యమంత్రి పర్యటిస్తుంటే, అదే శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న బీసీ వర్గానికి చెందిన మహిళా మంత్రి కొండా సురేఖ అక్కడ ఎందుకు లేరు? ఇది స్పష్టంగా ఒక బీసీ మంత్రిని, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకురాలిని తొక్కిపెట్టే కుట్ర కాదా?" అని నిలదీశారు."రాష్ట్రంలో సీఎం వర్గం, మంత్రుల మధ్య నడుస్తున్న ఆధిపత్య పోరు చివరకు దేవుళ్ల క్షేత్రాలకు, ప్రభుత్వ అధికారిక పర్యటనలకు పాకింది. పర్యటనకు సంబంధించిన కీలక నిర్ణయాల్లో గానీ, దర్శన సమయాల్లో గానీ సంబంధిత శాఖ మంత్రికి స్థానం లేకుండా చేయడం కాంగ్రెస్ పాలనా విఫలానికి అద్దం పడుతోంది. బిసి మహిళా మంత్రికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 'గౌరవం' ఇదేనా? అని జనం ముక్కున వేలేసుకుంటున్నారు" అని దుయ్యబట్టారు.ఈ అవమానంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బహిరంగంగా సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వ బీసీ వ్యతిరేక వైఖరిని ప్రజల ముందు ఎండగడతామని తాడూరి రఘు హెచ్చరించారు.

# బచ్చన్నపేటలో ఎలక్ట్రిక్ వెహికల్ షోరూం ప్రారంభం...!

- మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం...!!



**జనగామ/బచ్చన్నపేట, ఆగస్టు 16:** జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డైనమో ఎలక్ట్రిక్ వెహికల్ షోరూంను... జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు.బచ్చన్నపేట మండలం బండనాగారం గ్రామానికి చెందిన చల్లా సురేందర్‌రెడ్డి... డైనమో ఎలక్ట్రిక్ వెహికల్స్ డీలర్‌షిప్ తీసుకొని మండల కేంద్రంలో ఈ షోరూంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షోరూంలోని ఎలక్ట్రిక్ వాహనాలను కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరిశీలించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో మండల కేంద్రంలో షోరూం ఏర్పాటు చేయడం ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన ఖర్చులను తగ్గించుకోవడానికి ఎలక్ట్రిక్ వాహనాలు దోహదపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ మసూద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం లో సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి























**(మేడారం)ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 16( పీపుల్స్ న్యూస్)**
కార్యక్రమం లో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి

# ఎన్నో విశిష్టతలు కలిగిన మాసం శ్రావణమాసం

- నెల రోజుల పాటు భగవన్నామ స్మరణలో గడుపుదాం
- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు





**గజ్వేల్ ఆగస్టు 16**
శ్రావణమాసంలో ప్రతి ఇల్లు ఆలయాన్ని తలపిస్తుందని నెల రోజుల పాటు భగవన్నామ స్మరణతో ప్రతి దేవాలయం మారుమోగుతుందని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రావణమాసంలో చేసే ఏలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుందని పూజలు నోములలో భక్తులు మునిగి తేలుతారన్నారు. శ్రావణ మాసం అంటే శుభమాసం. శ్రావణ మాసాన్ని "నభో మాసం" అని కూడా అంటామని, నభో అంటే ఆకాశం అని అర్థం అన్నారు. ఈ నెలలో వచ్చే సోమవారాలు, మంగళవారాలు, శుక్రవారాలు, శనివారాలు ఎంతో పవిత్రమైనవన్నారు. ఈ నెలలో వచ్చే ముఖ్యమైన పర్వదినాలు జంధ్యాల పౌర్ణమి, కృష్ణాష్టమి, పోలాల అమావాస్య, నాగ పంచమి, పుత్రదా ఏకాదశి, దామోదర ద్వాదశి, వరహ జయంతి, హయగ్రీవ జయంతి ఇలా అనేక పండుగలు వస్తాయని ఎన్నో విశిష్టతలను సొంతం చేసుకున్న మాసం ఈ శ్రావణమాసం అన్నారు.

# మేడారం నుంచి ములుగు వరకు.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో సీఎం పర్యటన.

● వికలాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాల అందజేత.

● రూ.16,007 కోట్ల గ్రామీణ రహదారుల అభివృద్ధి ప్రణాళికకు ములుగు నుంచి శ్రీకారం.

● నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, తెలంగాణ తల్లి విగ్రహం ప్రారంభం.

● మల్లూరు నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు.

● జంపన్న వాగు సమగ్ర అభివృద్ధికి ర్యలు.మేడారం వైభవాన్ని ప్రపంచానికి చాటేలా అభివృద్ధి.

●ములుగు సమగ్ర అభివృద్ధి, గిరిజన సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి.

● ములుగును ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం: మంత్రి సీతక్క















**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 16( పీపుల్స్ న్యూస్)**

ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. మేడారం సమ్మక్క--సారలమ్మ వనదేవతల దర్శనం, చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ, శుద్ధ తాగునీటి కేంద్రం ప్రారంభం, గ్రామీణ రహదారుల అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం, అభివృద్ధి పనుల పైలాన్, తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ, నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు కామారెడ్డి జిల్లా నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాజ్య సభ సభ్యులు

**వేం నరేందర్ రెడ్డి మేడారం చేరుకున్నారు.**

ముఖ్యమంత్రికి రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణ రావు, నాయని రాజేందర్ రెడ్డి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆది నారాయణ, మురళి నాయక్, జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.

అక్కడి నుంచి కాన్వాయ్‌లో మేడారం సమ్మక్క--సారలమ్మ వనదేవతల ప్రధాన ముఖద్వారం వద్దకు చేరుకున్న ముఖ్య మంత్రికి గిరిజన పూజారులు డోలు వాయిద్యాలు, గిరిజన సంస్కృతి సంప్రదాయాలు, నృత్యాల నడుమ సాదర స్వాగతం పలికారు.

అనంతరం వనదేవతల గద్దెల వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి సమ్మక్క--సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తులాభారంలో 66 కిలోల నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని వనదేవతలను ప్రార్థించారు. పూజల అనంతరం గిరిజన పూజారులు ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య అతిథులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులకు సమ్మక్క--సారలమ్మ అమ్మవార్ల జ్ఞాపికలను మర్యాదపూర్వకంగా అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు చేయూత పింఛన్ మంజూరు చెక్కులు, పత్రాలను ముఖ్యమంత్రి అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మేడారానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శుద్ధ తాగునీటి కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ఆలయ పూజారులు, డోలు వాయిద్య కళాకారులు, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులతో ముచ్చటించి వారితో కలిసి చిత్రాలు దిగారు. మేడారం ప్రధాన కూడలిలో తనను కలిసేందుకు వచ్చిన ప్రజలు, అభిమానులను ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరించారు. మేడారం కార్యక్రమాలు ముగించుకున్న ముఖ్యమంత్రి మధ్యాహ్నం 3 గంటల 32 నిమిషాలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో ములుగు జిల్లా కేంద్రానికి బయలుదేరారు. ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, స్థానిక ప్రజాప్రతినిధులు,విజిల్లా అధికారులు, స్వాగతం పలికారు. అక్కడి నుంచి ములుగు గట్టమ్మ ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన గ్రామీణ రహదారుల అభివృద్ధి పైలాన్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి ఆవిష్కరించి రాష్ట్ర గ్రామీణ రవాణా రంగంలో నూతన అధ్యాయానికి ములుగు నుంచి శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.16,007 కోట్లతో 2,145 గ్రామీణ రహదారులను 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసే భారీ ప్రణాళికను ప్రభుత్వం చేపట్టింది. గ్రామ పంచాయతీల నుంచి మండల కేంద్రాలు, ప్రధాన రహదారులకు మెరుగైన అనుసంధానం కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి చేరుకున్న ముఖ్యమంత్రి జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సూచించే పైలాన్‌ను ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, రూ.63.50 కోట్లతో నిర్మించిన నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభించారు. జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన సుమారు రూ.868 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను పరిశీలించారు.

**ములుగు సమగ్ర అభివృద్ధే లక్ష్యం: ముఖ్యమంత్రి**

కలెక్టరేట్ సభా వేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సమ్మక్క--సారలమ్మల ఆశీస్సులతోనే గతంలో పీసీసీ అధ్యక్షుడిగా తాను చేపట్టిన పాదయాత్రను ములుగు గడ్డ నుంచి ప్రారంభించానని గుర్తుచేశారు. రాష్ట్ర నలుమూలల గ్రామాలు, గూడేలు, పల్లెల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన భరోసా మేరకు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

ములుగు జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, సాగునీరు, రహదారులు, ఉపాధి అవకాశాలు, పర్యాటక రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. సమ్మక్క--సారలమ్మ సన్నిధిని మరింత వైభవంగా తీర్చిదిద్ది మేడారం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటేలా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

మేడారం సమ్మక్క--సారలమ్మ దేవాలయ ప్రాంతాన్ని రామప్ప, వేయి స్తంభాల గుడి తరహాలో విశిష్టంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు మేడారం ఆధ్యాత్మిక, గిరిజన సాంస్కృతిక విశిష్టత మరింత వెలుగొందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

మల్లూరు నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనతో పాటు మల్లూరు ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మేడారం వచ్చే భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగును సమగ్రంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. జంపన్న వాగుపై అవసరమైన చోట చెక్‌డ్యామ్‌లు, స్నాన ఘట్టాల నిర్మాణం చేపట్టి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

గోదావరి తీరంలో ఉన్న ములుగు జిల్లాలో సాగునీటి కొరత లేకుండా చేయడానికి అవసరమైన ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులపై సమగ్ర సమీక్ష నిర్వహించి అవసరమైన నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సూచించారు. ఆదివాసీ బిడ్డల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.

యువతకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఆ తర్వాత నైపుణ్య విద్యపై దృష్టి సారించి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

12వ తరగతి అనంతరం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, పాలిటెక్నిక్ కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీ వంటి సంస్థల ద్వారా యువతకు సాంకేతిక, వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ములుగు ప్రాంతంలో గిరిజన విశ్వవిద్యాలయం అందుబాటులోకి రావడం

ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. జర్మనీ, జపాన్, కొరియా వంటి దేశాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా నిరుద్యోగ యువతకు జర్మన్, జపనీస్, కొరియన్ తదితర విదేశీ భాషలతో పాటు సాంకేతిక నైపుణ్యాల్లో శిక్షణ అందించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ 'సమ్మక్క--సారలమ్మ' పేరుతో మహిళలకు నాణ్యమైన చీరలను అందించనున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ ఏడాది డిసెంబర్‌లో చిలకపచ్చ రంగు చీరలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. మంత్రి సీతక్క పర్యవేక్షణలో చీరల ఎంపిక, రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు.

నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం అందుబాటులోకి రావడం ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల సేవలు ఒకేచోట ప్రజలకు మరింత సులభంగా అందుతాయని పేర్కొన్నారు. త్వరలోనే జిల్లాలో ఎస్పీ కార్యాలయం, కోర్టు భవనాల నిర్మాణాలను కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు.

ములుగు సమగ్ర అభివృద్ధి, గిరిజన ప్రాంతాల పురోగతి, మహిళల సంక్షేమం, యువతకు విద్య, ఉపాధి అవకాశాలు, మెరుగైన వైద్య సేవలు, సాగునీరు, రహదారులు, పర్యాటక రంగాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**ములుగును ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతాం: మంత్రి సీతక్క**

ముందుగా మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ములుగు జిల్లా, ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతమైన ములుగును హైదరాబాద్ వంటి అభివృద్ధి చెందిన ప్రాంతాలతో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

నూతన కలెక్టరేట్ కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతిని ధులు, అధికారులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపా రు. సమ్మక్క--సారలమ్మ సన్నిధిని గతంలో ఎన్న డూ లేని విధంగా అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం, ములుగు అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పలుమార్లు ఈ ప్రాంతాన్ని సందర్శించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ములుగు నియోజకవర్గానికి రాష్ట్రంలో అత్యధి.కంగా 5 వేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడం ఈ ప్రాంతంపై ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

సాగునీటి రంగంలో పొట్లపల్లి ఎత్తిపోతల పథకం, రామప్ప--లక్నవరం అనుసంధాన పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సమ్మక్క--సారలమ్మ సన్నిధి అభివృద్ధితో పాటు జిల్లాలో విద్య, వైద్యం, పర్యాటకం, గృహ నిర్మాణం, సాగునీరు, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.

ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా కట్టుబడి పనిచేస్తున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి దివ్య, మేడారం కార్యనిర్వహణ అధికారి వీరస్వామి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చదువుకున్న పాఠశాల పై మమకారం..

**- ప్రోత్సాహక బహుమతులు అందజేసిన కరాటే బాలు....**



**రాజాపేట, ఆగస్టు 16**

విద్యాబుద్ధులు, క్రమశిక్షణ నేర్చుకున్న పాఠశాలపై ఉన్న ప్రేమ, అభిమానంతో క్రీడల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను నీరటి బాల నరసయ్య ( కరాటే బాలు ) అందజేసి తన ఔదార్యాన్ని క్రీడల పై ఉన్న ప్రేమను, చదువుకున్న పాఠశాల పై మమకారాన్ని చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని క్రీడల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాజాపేట బాలికల ఉన్నత పాఠశాలలో తన స్వంత ఖర్చు తో పూర్వ విద్యార్థి రేణికుంట గ్రామానికి చెందిన నీరటి బాల నరసయ్య అందించారు.. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కిరణ్, మాదివిలత, పడమటి అనురాధ, జానకి, సరిత, అండాలు, వ్యాయమ ఉపాధ్యాయురాలు ఇమ్మడి శిరీష, వివిధ పార్టీల నాయకులు పెద్దలు ప్రజాప్రతినిధులు పేరెంట్స్ పాల్గొని కరాటే బాల నర్సయ్యనుఅభినందించారు .దాత కరాటే బాలరాజుకి కృతజ్ఞతలు తెలిపారు.

## బచ్చన్నపేటలో మాజీ ఎంపీపీ జిల్లా సరోజన 6వ వర్ధంతి పురస్కరించుకొని...అన్నదాన కార్యక్రమం...!

**- పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం...!!**




**జనగామ/బచ్చన్నపేట, ఆగస్టు 16**

జనగామ జిల్లా బచ్చన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన దాచేపల్లి కిషన్, కర్రె ఎల్లమ్మ, జిలాని బేగం కుటుంబ సభ్యులను సామాజిక సేవ నాయకుడు జిల్లా రవీందర్ తండ్రి జిల్లా బుచ్చయ్యతో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గంధమల్ల జంపయ్య... ప్రమాదవశాత్తు కాలు విరగడంతో ఆయనను ప రామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్వాల నర్సింగరావు, బాలకృష్ణ గౌడ్, ఎం డి గౌస్, మహేందర్ రెడ్డి, చిమ్ముల సుధాకర్ రెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, దేవరకొండ రమేష్, మచ్చ సుధాకర్, దాచేపల్లి నరసింహారావు, ఎనుగుల సత్తయ్య, రాగిశెట్టి అబ్బ సాయిలు, ఉన్నారు.

**ఘనంగా మాజీ ఎంపీపీ 6వ వర్ధంతి...**

మాజీ ఎంపీపీ జిల్లా సరోజన జ్ఞాపకార్థం బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో. ఆదివారం రోజున జిల్లా సరోజన భర్త జిల్లా బుచ్చయ్య కుమారులు జిల్లా రాజు, జిల్లా రవి, జిల్లా ఈశ్వర్ గార్ల ఆధ్వర్యంలో ఆరో వర్ధంతి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మండల కేంద్రంలోని మహిళలు, యువకులు, వృద్ధులు, ఆదివారం కావడంతో వ్యాపారులు సైతం అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలియో బాధితుడికి వాహనం అందజేత...!



**జనగామ/బచ్చన్నపేట, ఆగస్టు 16**

పోలియో వ్యాధితో నడవలేని నిరుపేద ఓడం రమేష్‌రెడ్డికి వాహనం అందజేశారు. జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలం అలీంపూర్ గ్రామానికి చెందిన రమేష్‌రెడ్డికి వాహనం అవసరమని స్థానిక కాంగ్రెస్ మండల కార్యదర్శి ఎల్లారెడ్డి తన దృష్టికి తీసుకువచ్చారని...నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ సహకారంతో పరిష్కరించి, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రమేష్‌రెడ్డికి వాహనం అందజేయడం తనకు ఎంతో సంతోషం, సంతృప్తిని కలిగించిందని... నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం తనకు ఆనందంగా ఉందన్నారు.

# 18న, రాజపేటలో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ



**రాజాపేట ఆగస్టు 16**

ఈనెల 18వ, తేదీ మంగళవారం రాజపేట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ 37వ జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాజపేట మండల గౌడ సంఘం గ్రామ గౌడ సంఘం సభ్యులు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రలో కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు కూడా తెలిసే విధంగా తమ వంతు బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. అదే స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం కొరకు దామాషా ప్రకారం విద్యా ఉద్యోగము ఆకలి అంటరానితనం దోపిడీ లేని సమాజం కోసం నడుం బిగించడమే సర్దార్ సర్వాయి పాపన్నకు మనమిచ్చే నివాళి అన్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా మండల నాయకులు పాల్గొంటున్నట్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్, రేణికుంట పి. ఎ. సి.ఎస్ చైర్మన్ కేజీ కే ఎస్ రాష్ట్ర సభ్యులు నమిల మహేందర్ గౌడ్, కేజీ కేఎస్ మండల కార్యదర్శి బత్తిని సత్యనారాయణ గౌడ్, కేజీ కేఎస్ ఉపాధ్యక్షులు భీమగాని గోపాల్ గౌడ్, కేజీ కే స్ రాష్ట్ర నాయకులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, నమిలే కేదార్ గౌడ్ లు పాల్గొన్నారు.

# ప్రశంసా పత్రం అందుకున్న మేక వెంకటేశ్వర రెడ్డి



**రాజాపేట ఆగస్టు16**

మండలంలోని నెమిల గ్రామానికి చెందిన మేక వెంకటేశ్వర రెడ్డి అరుదైన గుర్తింపు సాధించాడు. 23 సంవత్సరాలలో 117 సార్లు రక్తదానం చేసినందుకు గాను 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిల చేతుల మీదుగా ప్రశంసా పత్రము అందుకున్నారు. దీంతో పలువురు అభినందించారు.

# నేటి నుండి మండలంలో ప్రజావాణి

**- వివిధ శాఖ అధికారులు హాజరు కావాలి**

**- నోడల్ అధికారి ఎంపీడీవో శ్రీనివాసులు**

**నర్వ ఆగస్టు 16**

ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మండల స్థాయిలో సోమవారం నుండి ప్రారంభమవుతున్నట్లు నోడల్ అధికారి ఎంపీడీవో శ్రీనివాసులు వివరించారు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అర్జిదారుల దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు మండల స్థాయిలోని వివిధ శాఖ అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలియజేశారు దరఖాస్తుదారుడు దరఖాస్తు కాగితంతో పాటు జిరాక్స్ ను వెంట తెచ్చుకోవాలని కోరారు ప్రతి దరఖాస్తును నమోదు చేసుకొని పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఎంపీడీవో తెలియచేశారు.




# అమ్మవార్ల జ్ఞాపికను సీఎం, మంత్రులకు అందజేసిన మంత్రి సీతక్క
































**మేడారం ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 16 (పీపుల్స్ న్యూస్)**

మేడారం: వనదేవతలు సమ్మక్క--సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి కి, మంత్రులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మర్యాదపూర్వకంగా అమ్మవార్ల జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రులకు అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. వనదేవతల సన్నిధిలో సీఎం పర్యటన సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కిసాన్ కా(రైతుల) యూరియా కష్టాలు ఎప్పటి దంకో ?

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను పరేషాన్ చేస్తుండ్రు**

**యూరియా దొరకనిత్తలేరు**

**సదువు, రాని, టచ్చు ఫోను, సొలత్ లేని రైతులను బోల్తా గొడుతున్నరు**

**ఖమ్మం/ఆగష్టు16/(పీపుల్స్ న్యూస్)**

నేలకొండపల్లి లో రైతులు కు యూరియా అందడం లేదు, రైతులు దేశానికే వెన్నెముక అని, దేశానికే అన్నదాత అని, రారాజు అని నాయకులు, మస్తుగ పబ్లిక్ ల సదువుతరు గానీ, ప్రభుత్వాలు రైతులపై శీతకన్ను వేస్తరు, ఆన్లైన్ వచ్చిన కొంచెంసేపటి కీ స్టాక్ అయిపోతుంది. రైతులు కు ఆన్లైన్ కష్టాలు అందరికి స్మార్ట్ ఫోన్ లు ఉండవ్, ఉన్న టెక్నాలజీ తెలియక పోవడం ఇబ్బంది పడుతున్నారు ప్రతి రైతులు కు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలి లేని పక్షం లో ఆమ్ ఆద్మీ పార్టీ రైతుల తరుపున పోరాటం కు దిగుతుంది. జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి శ్రీనివాస్.



# కేబీఆర్ చుట్టూ ట్రాఫిక్ ఉపశమనం!

## ●రూ.1,090 కోట్లతో హెచ్-సిటీ ప్రాజెక్టు పనులు

## ●ఈ నెల 18 నుంచి కేబీఆర్ పార్క్ చుట్టూ వన్-వే అమలు

**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో, ఆగస్టు 16 (పీపుల్స్ న్యూస్)** వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా, నిర్మాణ సమయాన్ని గణనీయంగా తగ్గించేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నామని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ అన్నారు. మహానగరంలో నానాటికీ పెరుగుతున్న వాహనాల రద్దీకి చెక్ పెడుతూ, నగర రవాణా వ్యవస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్-సిటి) ప్రాజెక్టును చేపట్టింది. అందులో భాగంగా, నగరంలోని అత్యంత కీలకమైన కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న 6 ప్రధాన జంక్షన్లలో రూ. 1,090 కోట్ల అంచనా వ్యయంతో 7 మల్టీ-లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్లు, 7 డైరెక్షనల్ అండర్‌పాస్‌లు మొత్తం 14 నిర్మాణాల బృహత్తర నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. ఈ నిర్మాణ పనులను ఎటువంటి ఆటంకాలు లేకుండా శరవేగంగా పూర్తి చేసి, త్వరితగతిన ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ నెల 18వ తేదీ నుంచి కేబీఆర్ పార్క్ చుట్టూ వన్-వే ట్రాఫిక్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఈ వన్-వే అమలుపై నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, మాట్లాడుతూ సమగ్ర అధ్యయనం, రెండు విడతల ట్రయల్ రన్స్ అనంతరం జీహెచ్ఎంసీ సహకారంతో క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కేబీఆర్ పరిసర కాలనీవాసులు, వాకర్స్, సంక్షేమ సంఘాల ప్రతినిధులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ.. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ ప్రణాళికల్లో ఎప్పటికప్పుడు మార్పులు చేస్తున్నామన్నారు. కేబీఆర్ కారిడార్‌లో ట్రాఫిక్ రద్దీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చేపట్టిన ఈ కీలక ప్రాజెక్టుకు నగరవాసులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

హెచ్-సిటీ' ప్రాజెక్టు - సమగ్ర వివరాలు:

మొత్తం 24 నెలల కాలపరిమితితో రూపుదిద్దుకుంటున్న ఈ హెచ్-సిటీ ప్రాజెక్టులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న 6 ప్రధాన జంక్షన్లను రెండు ప్యాకేజీలుగా వర్గీకరించి అభివృద్ధి చేస్తున్నారు. ప్యాకేజీ-1 (3 జంక్షన్లు): (జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్, ముగ్ధ జంక్షన్లు)


కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ ఌ ముగ్ధ జంక్షన్ల వద్ద:

జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుండి క్యాన్సర్ హాస్పిటల్ వైపు వెళ్లే స్ట్రెయిట్ ట్రాఫిక్ కోసం కేబీఆర్ ఎంట్రెన్స్ వద్ద 330 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ అండర్‌పాస్. పంజాగుట్ట నుండి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు రైట్ టర్నింగ్ ట్రాఫిక్ కోసం కేబీఆర్ ఎంట్రెన్స్ వద్ద 900 మీటర్ల 3-లేన్ యూని-డైరెక్షనల్ ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్, కేబీఆర్ ఎంట్రెన్స్ నుండి పంజాగుట్ట వైపు వెళ్లే స్ట్రెయిట్ ట్రాఫిక్ కోసం ముగ్ధ జంక్షన్ వద్ద 260 మీటర్ల 3-లేన్ యూని-డైరెక్షనల్ అండర్‌పాస్.

**జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్ వద్ద:**

- రోడ్ నం. 45 జంక్షన్ నుండి కేబీఆర్ ఎంట్రెన్స్, యూసుఫ్‌గూడ వైపు వెళ్లే స్ట్రెయిట్, రైట్ టర్నింగ్ ట్రాఫిక్ కోసం 740 మీటర్ల వై షేప్ (4/3/2 లేన్) యూని-డైరెక్షనల్ అండర్‌పాస్. కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ నుండి రోడ్ నం. 36 వైపు వెళ్లే స్ట్రెయిట్ ట్రాఫిక్ కోసం 745 మీటర్ల 4-లేన్ బై-డైరెక్షనల్ ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్. యూసుఫ్‌గూడ వైపు నుండి రోడ్ నం. 45 వైపు వెళ్లే స్ట్రెయిట్ ట్రాఫిక్ కోసం 770 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ సెకండ్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్.






**ప్యాకేజీ-2 (4 జంక్షన్లు):**

(రోడ్ నంబర్ 45 జంక్షన్, ఫిలింనగర్ జంక్షన్, మహారాజా అగ్రసేన్ జంక్షన్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్)

**రోడ్ నంబర్ 45 జంక్షన్ వద్ద:**

- ఫిలింనగర్ నుండి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్లే స్ట్రెయిట్ ట్రాఫిక్ కోసం 290 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ అండర్‌పాస్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుండి రోడ్ నం. 45 వైపు రైట్ టర్నింగ్ ట్రాఫిక్ కోసం 500 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్.

ఫిలింనగర్ జంక్షన్ వద్ద:

- మహారాజా అగ్రసేన్ జంక్షన్ నుండి రోడ్ నం. 45 వైపు వెళ్లే స్ట్రెయిట్ ట్రాఫిక్ కోసం 430 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ అండర్‌పాస్. ఫిలింనగర్ వైపు నుండి మహారాజా అగ్రసేన్ వైపు రైట్ టర్నింగ్ ట్రాఫిక్ కోసం 600 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్.

**మహారాజా అగ్రసేన్ జంక్షన్ వద్ద:**

- బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ నుండి ఫిలింనగర్ వైపు వెళ్లే స్ట్రెయిట్ ట్రాఫిక్ కోసం 410 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ అండర్‌పాస్. ఫిలింనగర్ నుండి రోడ్ నం. 12 వైపు రైట్ టర్నింగ్ ట్రాఫిక్ కోసం 590 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్.

**బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వద్ద:**

- కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ నుండి మహారాజా అగ్రసేన్ వైపు రైట్ టర్నింగ్ ట్రాఫిక్ కోసం 330 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ అండర్‌పాస్. మహారాజా అగ్రసేన్ నుండి రోడ్ నం. 10 వైపు వెళ్లే ట్రాఫిక్ కోసం 540 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్.

**జంక్షన్ల వారీగా పీక్ అవర్ ట్రాఫిక్ డేటా**

కోర్ సిటీని ఐటీ సాఫ్ట్‌వేర్ హబ్‌తో అనుసంధానించే కేబీఆర్ పార్క్ కారిడార్ నగరంలోనే అత్యంత రద్దీగల కీలక రవాణా మార్గం. ఉదయం, సాయంత్రం వేళల్లో పీక్ అవర్స్‌లో ఈ మార్గంలో ఉండే వాహనాల రాకపోకల ఒత్తిడిని శాస్త్రీయంగా అంచనా వేసేందుకు ప్యాసింజర్ కార్ యూనిట్స్ పర్ అవర్ ప్రాతిపదికన సేకరించిన డేటా.. ఇక్కడి రద్దీ తీవ్రతను స్పష్టం చేస్తోంది.ఈ గణాంకాల ప్రకారం.. ప్రాజెక్టు పరిధిలోని 6 ప్రధాన జంక్షన్లలో జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్ గంటకు 15,321 ప్యాసింజర్ కార్ యూనిట్ల రద్దీతో మొదటి స్థానంలో నిలవగా, కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ జంక్షన్ గంటకు 13,516 ౢాజఖల రాకపోకలతో తర్వాతి స్థానంలో ఉంది. ఈ రెండు జంక్షన్లు నిత్యం కిక్కిరిసిపోతూ ప్రధాన బాటిల్‌నెక్‌లుగా మారాయి. ఇక మహారాజా అగ్రసేన్ జంక్షన్ (10,356ౢాజఖ), రోడ్ నంబర్ 45 జంక్షన్ (9,966ౢాజఖ), ఫిలింనగర్ జంక్షన్ (9,605ౢాజఖ) ల వద్ద ప్రతి గంటకూ దాదాపు 10 వేల కార్ల సామర్థ్యంతో సమానమైన వాహనాల ప్రవాహం నమోదవుతు ండగా, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వద్ద గంటకు 5,880ౢాజఖల వాహన రద్దీ ఉంటోంది.

**రద్దీ నివారణే ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం**

పీక్ అవర్స్‌లో గంటకు 10 వేల నుండి 15 వేలకు పైగా వాహనాలు దాటే ఈ మార్గంలో సాధారణ సిగ్నల్ విధానం ద్వారా ట్రాఫిక్‌ను నియంత్రించడం అసాధ్యం. సిగ్నల్స్ వద్ద నిత్యం వాహనాలు నిలిచిపోతుండటంతో కేబీఆర్ పార్క్ చుట్టూ తీవ్రమైన రద్దీ ఏర్పడుతోంది. ఈ నగర రవాణా చిక్కుముళ్లను మూలాల నుంచి నిర్మూలించి, ప్రయాణాన్ని సుగమం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం 'హెచ్-సిటీ' ప్రాజెక్టును పట్టాలెక్కించింది. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. " మల్టీ-లెవెల్ నిర్మాణాలు పూర్తయితే కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్, రోడ్ నం. 45, ఫిలింనగర్, మహారాజా అగ్రసేన్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ల వద్ద 100% ట్రాఫిక్ సమస్య పరిష్కారమై సిగ్నల్ రహిత రాకపోకలు సాగుతాయి. అత్యంత రద్దీ ఉండే జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద 80% మేర ప్రయాణ ఇబ్బందులు తొలగిపోతాయి. ఫలితంగా కోర్ సిటీ-ఐటీ కారిడార్ మధ్య ప్రయాణ సమయం తగ్గడంతో పాటు కోట్లాది రూపాయల విలువైన ఇంధనం ఆదా అవుతుంది. అంతేకాకుండా జంక్షన్ల వద్ద నిలిచిపోయే వాహనాలు తగ్గడం వల్ల కేబీఆర్ పార్క్ చుట్టూ కార్బన్ ఉద్గారాలు గణనీయంగా తగ్గి పర్యావరణం పరిరక్షించబడుతుంది. ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే వన్-వే విధానం వల్ల తొలి రోజుల్లో వాహనదారులకు రూట్ మారడం వల్ల కొంత ఇబ్బంది ఎదురుకావచ్చు. కానీ పనులను నిర్ణీత వ్యవధిలో శరవేగంగా పూర్తి చేసి, భవిష్యత్తు తరాలకు సుఖమయమైన ప్రయాణాన్ని అందించడానికే ఈ ఏర్పాటు చేశాం. భవిష్యత్ ప్రయోజనాల కోసమే తాత్కాలిక వన్-వే. ప్రాజెక్టు నిర్మాణానికి వాహనదారులు, స్థానిక నివాసితులు, నగర ప్రజలందరూ పోలీస్ శాఖకు సంపూర్ణంగా సహకరించాలి" అని విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్ సిటీ పోలీసు శాఖలో 150 ఎస్‌పీఓ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 16 (పీపుల్స్ న్యూస్)** హైదరాబాద్ సిటీ పోలీసు విభాగంలో ఖాళీగా ఉన్న 150 ప్రత్యేక పోలీసు అధికారుల పోస్టులను పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు మాజీ సైనికులు, మాజీ పారామిలిటరీ బలగాలు , రిటైర్డ్ పోలీసు సిబ్బంది నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మాజీ సైనికుల వయస్సు 31-08-2026 నాటికి 58 సంవత్సరాల కంటే తక్కువ ఉండాలి. అలాగే మాజీ పారామిలటరీ , రిటైర్డ్ పోలీసు సిబ్బంది తమ పదవీ విరమణ పొందిన తర్వాత రెండు సంవత్సరాల లోపు వారై ఉండాలి. వీరికి గరిష్ట వయోపరిమితి 62 సంవత్సరాలుగా నిర్ణయించారు. ఎంపికైన వారికి నెలకు రూ. 26,000/- గౌరవ వేతనంగా చెల్లిస్తారు. ఎలాంటి వేతనంతో కూడిన సెలవులు ఉండవు, కానీ అత్యవసర సమయంలో వేతనం చెల్లింపు లేకుండా సెలవులు మంజూరు చేస్తారు.డిశ్చార్జ్ బుక్ / డిశ్చార్జ్ సర్టిఫికేట్ / రిటైర్మెంట్ ఆర్డర్, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, ఎస్‌బీఐ పాస్ బుక్ జిరాక్స్, ఓటరు గుర్తింపు కార్డు మరియు కుల ధృవీకరణ పత్రం.టెక్నికల్ ట్రేడ్ ప్రొఫిషియన్సీ సర్టిఫికెట్,డ్రైవర్ అభ్యర్థులకు చెల్లుబాటు అయ్యే ఎల్ఎంవి / హెచ్ఎంవి డ్రైవింగ్ లైసెన్స్,మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులందరూ అవసరమైన పత్రాలతో హైదరాబాద్, పెట్లబుర్జ్‌లోని కార్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న ఎస్పీఓ కార్యాలయంలో వ్యక్తిగతంగా హాజరై దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులను సమర్పించడానికి ఈ నెల25 సాయంత్రం 5:00 గంటల వరకు చివరి గడువుగా నిర్ణయించారు.

# నకిలీ పంచలోహ లక్ష్మీదేవి విగ్రహం, అరుదైన రాయి పేరిట మోసం

**- ఆరుగురిని అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్**



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 16 (పీపుల్స్ న్యూస్)**

నకిలీ పంచలోహ లక్ష్మీదేవి విగ్రహం, మహిమలు ఉన్నాయంటూ ప్రచారం చేసిన ఒక రాయిని అధిక ధరలకు విక్రయించి అమాయకులను మోసం చేసేందుకు యత్నిస్తున్న ఆరుగురి ముఠాను జూబ్లీహిల్స్ జోన్ టాస్క్‌ఫోర్స్ , మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు ఉమ్మడిగా దాడి చేసి పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను హైదరాబాద్ సిటీ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గాయక్వాడ్ వైభవ్ రఘునాథ్ వెల్లడించారు. శనివారం కాటేదాన్‌లోని లక్ష్మిగూడ ప్రాంతంలో కొనుగోలుదారుల కోసం వేచి చూస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఈ దాడి నిర్వహించారు. పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం --- మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేటకు చెందిన కేతావత్ రాజు అలియాస్ కట్టప్ప (38 ) , మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతానికి చెందిన పి. నరసింహ(45), కాటేదాన్,లక్ష్మిగూడ కు చెందిన వడత్య కుమార్ (34 ), ప్రవీణ్ సింగ్(34),, మంగళి బసవ నరేష్ (38) , వేములవాడకు చెందిన సిద్ధాంతి చల్లా రవి(38): ఒక ముఠాగా ఏర్పడ్డారు. 2024లో పి. నరసింహ అనే వ్యక్తి వేములవాడకు చెందిన చల్లా రవి, కొండపల్లి భిక్షపతి వద్ద నుంచి నకిలీ పంచలోహ లక్ష్మీదేవి విగ్రహాన్ని రూ. 10,00,000లకు కొనుగోలు చేసి మోసపోయాడు. ఆ తర్వాత ఆ విగ్రహాన్ని వడత్య కుమార్‌కు అందజేశాడు. దాంతో తామంతా ఒక గుంపుగా ఏర్పడి, ఆ నకిలీ విగ్రహానికి దివ్యశక్తులు ఉన్నాయని, అదృష్టాన్ని తీసుకొస్తుందని నమ్మబలికి అమాయకులకు భారీ ధరలకు విక్రయించాలని ప్లాన్ చేశారు. ఇదే సమయంలో కేతావత్ రాజు తన వద్ద ఒక అరుదైన గులాబీ రంగు రాయి ఉందని, దాన్ని కూడా అధిక ధరకు విక్రయించవచ్చని భావించి ముఠాలో చేరాడు. శనివారం కాటేదాన్, లక్ష్మిగూడ సమీపంలో ఈ నకిలీ విగ్రహం ,రాయిని విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వారినుంచి 01 నకిలీ పంచలోహ లక్ష్మీదేవి విగ్రహం, గులాబీ రంగు రాయి , ఎర్టిగా వాహనం (టీఎస్ 04 బి 0549), 5 మొబైల్ ఫోన్లు, 3 రసాయన ద్రావణాల బాటిళ్లు, 02 ఎరుపు రంగు తువాళ్లు స్వాధీనం చేసుకున్నారు. జూబ్లీహిల్స్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఛెత్రి యాదేందర, సబ్-ఇన్‌స్పెక్టర్ జి. సందీప్ రెడ్డి బృందం మైలార్‌దేవ్‌పల్లి పోలీసులతో కలిసి ఈ అపరేషన్ నిర్వహించారు. నిందితులను స్వాధీనం చేసుకున్న సొత్తుతో సహా తదుపరి విచారణ నిమిత్తం మైలార్‌దేవ్‌పల్లి పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్ఓ కు అప్పగించారు.

# అక్రమంగా మెఫెంథెర్మైన్ ఇంజెక్షన్లు విక్రయిస్తున్న ముగ్గురు నిందితుల ముఠా అరెస్ట్

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 16 (పీపుల్స్ న్యూస్)** చట్టవిరుద్ధంగా మెఫెంథెర్మిన్ సల్ఫేట్ ఇంజెక్షన్లను నిల్వ ఉంచి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తుల ముఠాను హైదరాబాద్ సిటీ, రాజేంద్రనగర్ జోన్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు ఫలక్‌నుమాలోని నవాబ్ సాహెబ్ కుంట ప్రాంతంలో దాడి నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ బృందం, మహమ్మద్ ఐజాజ్ (23) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించింది. ఈ వ్యవహారంలో ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌లో డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ కింద కేసు నమోదు చేశారు. పోలీసుల విచారణలో ప్రధాన నిందితుడు మహమ్మద్ జుబేర్ అలియాస్ జుబేర్ 'ఇండియా మార్ట్' ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ద్వారా తక్కువ ధరకు ఇంజెక్షన్లను ఆర్డర్ చేసి, థర్డ్ పార్టీ కొరియర్ సేవల ద్వారా తెప్పించుకుంటున్నట్లు తేలింది. సుమారు ?5,000 లకు 30 ఇంజెక్షన్ల ప్యాక్‌ను కొనుగోలు చేసి, ఒక్కో ఇంజెక్షన్‌ను ?1,000 చొప్పున విక్రయిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నట్లు వెల్లడైంది. జుబేర్(30) సూచనల మేరకు మహమ్మద్ సైఫ్ ఖాన్(20) ఈ ఇంజెక్షన్లను సరఫరా చేయగా, మహమ్మద్ ఐజాజ్(23) వాటిని విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మాదకద్రవ్యాలు లేదా నిషేధిత మందుల విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 112 లేదా హైదరాబాద్ సిటీ పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లకు తెలియజేయాలని ప్రజలను కోరడమైనది. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయి. 110 మెఫెంథెర్మిన్ సల్ఫేట్ ఇంజెక్షన్ వైయల్స్ , 25 సిరంజిలు, 03 మొబైల్ ఫోన్లు మొత్తం సొత్తు విలువ రూ. 6,00, 000/- గా అంచనా స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ , శంషాబాద్ జోన్ల అదనపు డిసిపి కె.ఎస్. రావు పర్యవేక్షణలో, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రవి, సబ్-ఇన్‌స్పెక్టర్ ధర్మేష్, పిసి కృష్ణ గౌడ్ , బృందం సమర్థవంతంగా పనిచేసి నిందితులను పట్టుకున్నందుకు హైదరాబాద్ సీపీ వారిని అభినందించారు.







# మద్యం మత్తులో వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**- 2 రోజుల ప్రత్యేక తనిఖీల్లో 271 మందిపై కేసులు నమోదు**

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 16 (పీపుల్స్ న్యూస్)**

మద్యం మత్తులో వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అన్నారు. రహదారి భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రెండు రోజుల పాటు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల సమయంలో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ మొత్తం 271 మంది డ్రైవర్లు పోలీసులకు పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో 228 మంది ద్విచక్ర వాహనదారులు, 20 మంది త్రీ-వీలర్ (ఆటో) డ్రైవర్లు, 23 మంది ఫోర్-వీలర్ , ఇతర వాహన చోధకులు ఉన్నారు.ఈ తనిఖీల్లో వాహనదారుల రక్తంలో ఆల్కహాల్ శాతం ఆధారంగా కేసులు నమోదు చేశారు. 30 నుండి 50 మోతాదు ఉన్నవారు 55 మంది, 51 నుండి 100 మోతాదు ఉన్నవారు 103 మంది, 101 నుండి 150 మోతాదు ఉన్నవారు 68 మంది పట్టుబడ్డారు. అలాగే 151 నుండి 200 మోతాదు ఉన్నవారు 29 మంది, 201 నుండి 250 మోతాదు ఉన్నవారు 5 మంది, 251 నుండి 300 మోతాదు ఉన్నవారు 7 మంది ఉండగా, 300 అంతకంటే ఎక్కువ మోతాదు ఉన్నవారు 4 మంది ఉన్నారు. ఈ విధంగా మొత్తం 271 కేసులు నమోదయ్యాయి. మద్యం తాగి వాహనాలు నడిపే నిబంధనల ఉల్లంఘనలపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. వాహనదారులు, నగర ప్రజలందరూ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సంపూర్ణంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## ఆలయ కమిటీని సన్మానించిన మంథని మున్సిపల్ చైర్మన్



**కమాన్ పూర్** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరాహస్వామిని ఆదివారం మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ దంపతులు దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్, డైరెక్టర్లను మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూర కోటేష్, ఎమ్మెస్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శి విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మంథని, ఆగస్టు 16**
పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాలలో 2000--2001 సంవత్సరంలో పదవతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు.ఎన్నో ఏళ్ల తర్వాత ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాలలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. పాత మిత్రులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను మరోసారి గుర్తు చేసుకోవడం ప్రత్యేక అనుభూతిని కలిగించిందని పూర్వ విద్యార్థులు తెలిపారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకుంటూ తమ ప్రస్తుత స్థితిగతులను, ఉద్యోగ, వ్యాపార, కుటుంబ విషయాలను పంచుకున్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవాలని నిర్ణయించారు. కార్యక్రమంలోపూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజ్ భవన్ 'ఎట్ హోమ్ 'కు గుంజపడుగు సర్పంచ్ సంధ్య బానేష్



**మంథని:16 ఆగష్టు (డీప్ పల్స్):**-స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ రాజ్భవన్ లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా నిర్వహించిన 'ఎట్ హోమ్ 'తేనీటి విందు కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా గుంజపడుగు గ్రామ సర్పంచ్ దండెవేన సంధ్య బానేష్ హాజరయ్యారు.రాజ్భవన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం లభించడం తనకు ప్రత్యేక అనుభూతిని కలిగించిందని సంధ్య బానేష్ తెలిపారు.సర్పంచ్ గా గ్రామ అభివృద్ధికి మరింత బాధ్యతతో పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.గుంజపడుగులో మౌలిక వసతులు, తాగునీరు, పారిశుద్ధ్యం,విద్య, వైద్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన సౌక ర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానన్నారు.గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.'ఎట్ హోమ్' కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం కల్పించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అధికారులు, సహకరించిన వారికి సంధ్య బానేష్ కృతజ్ఞతలు తెలిపారు

## సింగరేణిలో అలియాస్ బాధితుల ఆమరణ దీక్షలు క్షీణిస్తున్న పలువురి ఆరోగ్యం



**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 16 :** సింగరేణిలో అలియాస్ పేర్ల బాధితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. రెండు రోజులుగా కొత్తగూడెంలోని సంస్థ కార్యాలయం ఎదుట బాధితులు ఆమరణ నిరాహార దీక్షలకు దిగారు. సింగరేణిలోని 12 ఏరియాల్లో సుమారు 400 మంది అలియాస్ పేర్ల బాధితులు ఉన్నారు. సింగరేణి విజిలెన్స్ విచారణ పేరుతో 2020 సంవత్సరం నుంచి ఉద్యోగాలు రాని కార్మికుల వారసులు.. ఈనెల 12వ తేదీన సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. కానీ సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో.. 14నుంచి ఆమరణ దీక్షను ప్రారంభించారు. రెండురోజులుగా 8 మంది అలియాస్ పేర్ల బాధితులు ఆమరణ దీక్ష చేపట్టడంతో.. ఆదివారం వారి ఆరోగ్యం క్షీణించింది. బీపీ తగ్గడంతో నీరసించారు. కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు.

# యువత ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇచ్చి డ్రగ్స్కు దూరంగా ఉండాలి ,

- గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా 'మన రన్--2026' రెండో ఎడిషన్
- జెండా ఊపి రన్‌ను ప్రారంభించిన హైదరాబాద్ సీపీ సజ్జనార్, డీసీపీ అన్నపూర్ణ









**హైదరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 16 (పీపుల్స్ న్యూస్)**
యువత ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇచ్చి , డ్రగ్స్కు దూరంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు.ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచాలనే సందేశంతో నేట్వర్క్ 18 ఆధ్వర్యంలో, న్యూస్ 18 తెలుగు సంయుక్తంగా నిర్వహించిన 'మన రన్--2026' రెండో ఎడిషన్ ఆదివారం గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో ఉత్సాహంగా జరిగింది.ఈ కార్యక్రమానికి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, సైబరాబాద్ అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, న్యూస్18 డిప్యూటీ ఎడిటర్ పీవీ రమణ కుమార్, కార్యక్రమ నిర్వాహకులు కలిసి జెండా ఊపి 'మన రన్--2026'ను ప్రారంభించారు. ఉదయం 5.30 గంటల నుంచే గచ్చిబౌలి స్టేడియం రన్నర్లతో సందడిగా మారింది. పిల్లలు, యువత, కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు సహా సుమారు 5 వేల మంది ఉత్సాహంగా వివిధ రన్ కేటగిరీల్లో పాల్గొన్నారు. ఫిట్‌నెస్‌ను ప్రజల జీవనశైలిలో భాగం చేయడం, అన్ని వయసుల వారిని శారీరక దారుఢ్యం వైపు ప్రోత్సహించడం, ఆరోగ్య చైతన్యాన్ని పెంచడం, కమ్యూనిటీ స్పిరిట్‌ను బలోపేతం చేయడం 'మన రన్' ప్రధాన లక్ష్యాలని నిర్వాహకులు తెలిపారు. గత ఎడిషన్‌లో 4 వేల మందికి పైగా పాల్గొనగా, ఈసారి మరింత విస్తృత స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నెట్వర్క్18, న్యూస్18 తెలుగు ను అభినందిస్తున్నాను" అని అన్నారు.యువత వ్యసనాల బారిన పడి విలువైన జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని సీపీ అన్నారు. మద్యపానం సేవించి వాహనం నడపడం నేరమని... అలాంటి వాటిని నివారించేందుకే డ్రంకన్ డ్రైవ్ లు నిర్వహిస్తామ చెప్పారు.

**ప్రతిరోజూ ఫిట్‌నెస్‌కు సమయం కేటాయించాలి: డీసీపీ అన్నపూర్ణ**

డీసీపీ అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. "ప్రతిరోజూ వాకింగ్, రన్నింగ్ లేదా వ్యాయామం కోసం కొంత సమయం కేటాయించాలి. యువత డ్రగ్స్‌కు 'నో' చెప్పి ఆరోగ్యకరమైన జీవనశైలిని ఎంచుకోవాలి. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం" అని అన్నారు.

**1కె నుంచి 10కె వరకు రన్ కేటగిరీలు**

'మన రన్--2026'లో పిల్లల కోసం 1కె, 2కెకిడ్స్ ఫన్ రన్స్, 2కె కాస్ట్యూమ్ రన్, 3కె వాక్‌థాన్, 5కె, 10కె ఫన్ రన్స్‌తో పాటు 5కె, 10కె టైమ్డ్ రన్స్ నిర్వహించారు. టైమ్డ్ రన్‌లలో ఓపెన్, వెటరన్ విభాగాల్లో పురుషులు, మహిళలు పోటీపడ్డారు. మొత్తం రూ.3 లక్షల ప్రైజ్ పూల్ ప్రకటించారు. టైమ్డ్ రన్‌లకు చిప్ టైమింగ్ సదుపాయం కల్పించగా, పాల్గొన్న రన్నర్లకు టీ-షర్ట్, బిబ్, ఫినిషర్ మెడల్ అందించారు.

**విజేతలకు బహుమతులు, నగదు పురస్కారాలు**


10కె, 5కె టైమ్డ్ రన్‌లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు ట్రోఫీలు, మెడల్స్‌తో పాటు నగదు పురస్కారాలను అందజేశారు.10కె ఓపెన్ పురుషుల విభాగంలో షరద్ అహిరే (30:30) ప్రథమ, రోహిత్ బిన్నర్ (30:35) ద్వితీయ, చైతన్య రూప్‌నర్ (30:41) తృతీయ స్థానాల్లో నిలిచారు. 10కె ఓపెన్ మహిళల విభాగంలో యామిని ఠాకరే (37:30) మొదటి, సాక్షి పోలోజ్వర్ (38:10) రెండో, గడ్డం రాజేశ్వరి (41:55) మూడో స్థానాలు సాధించారు.10కె వెటరన్ పురుషుల విభాగంలో ప్రమోద్ ఉర్కుడే (35:25), ఏ.ఎం.ఆర్.పీ. (35:37), భాస్కర్ కాంబ్లే (36:22) వరుసగా తొలి మూడు స్థానాలు సాధించగా, వెటరన్ మహిళల విభాగంలో సుపర్ణా దాస్ (50:16), క్షీరసాగర రామాస్మిత (53:04), వందనా సింగ్ (54:45) విజేతలుగా నిలిచారు.5కె ఓపెన్ పురుషుల విభాగంలో దాదా షింగడే (15:27), అనికేత్ దేశ్‌ముఖ్ (15:29), లవ్ చౌధరీ (15:33) తొలి మూడు స్థానాలు సాధించారు. 5ఖ ఓపెన్ మహిళల విభాగంలో షివానీ సాహు (18:49), కోడవత్ స్వప్న (19:08), అంజలి పండిత్ (20:16) వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు.5 కె వెటరన్ పురుషుల విభాగంలో సంతు జీవా వార్డే (18:07), ఏ.ఆర్.పీ. (18:38), రంజిత్ కన్బార్కర్ (19:47), వెటరన్ మహిళల విభాగంలో జ్యోతి ప్రోవా దత్తా ఖానికర్ (27:31), సవితా శాస్త్రి (29:51), ఉషా దీప్‌చంద్ పాటిల్ (39:58) తొలి మూడు స్థానాలను సాధించారు.'మన రన్--2026' రెండో ఎడిషన్ విజయవంతంగా ముగియడంతో హైదరాబాద్‌లో ఫిట్‌నెస్ సంస్కృతికి మరింత ఊతం లభించింది. "ఆరోగ్యం కోసం పరుగెత్తండి.. డ్రగ్స్‌కు దూరంగా ఉండండి.. ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కండి" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్లింది.

## వైభవంగా శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ( బౌరమ్మగుడి ) ఆలయ వార్షికోత్సవం









**కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (పీపుల్స్ న్యూస్)**
దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ లో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ( బౌరమ్మగుడి ) ఆలయ వార్షికోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ శ్రీ భౌరంపేట్ బంగారు మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాల సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు రెండు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాల తో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి వెల్లివిరియాలని స్వామివారిని, అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు జిన్నారం వెంకటేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలీస్ గోవింద్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాచారం మురళీ యాదవ్ , ఆలయ కమిటీ అధ్యక్షులు ఎం. యాదిరెడ్డి , తాజా మాజీ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం, ఆగస్టు 17, 2026
పీపుల్స్ న్యూస్ దినపత్రిక
8

# వంజరి గ్రామస్తుల సమస్యలపై సబితా మనోహర్ ఆరా



■ సిర్పూర్ నియోజకవర్గం టి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి కావేటీ సబితా మనోహర్.....

**కొమరంబీమ్ ఆసిఫాబాద్:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్‌నగర్ మండలంలోని వంజరి గ్రామంలో సిర్పూర్ నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి కావేటి సబితా మనోహర్ గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు.

వెంటనే స్పందించి జీపీ కార్యదర్శి కీ చరవాణి ద్వారా గ్రామంలో పెన్షన్ సమస్యలు ఉన్నా యని అర్హులైన ప్రతి వారికీ సంక్షేమ ఫలాలు ఇవ్వాలని కార్యదర్శికి సూచించారు. ఈ సందర్భ ంగా సమస్యలనుఅడిగి తెలుసు కున్నారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా తనను నేరుగా సం ప్రదించాలని, అన్ని వేళలా ప్రజలకు అందు బాటులో ఉంటానని తెలిపారు. ప్రజలు ఎవరూ అధైర్యపడవద్దని, "నేనున్నాను.. మీకు అండగా ఉంటాను" అంటూ సబితా మనోహర్ వారికి ధైర్యం కల్పించారు. గ్రామ సమస్యల పరిష్కా రానికి నిరంతరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాలూరులో యువశక్తి ట్రస్ట్ స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాలు

■ ఈ సందర్భంగా విద్యార్థులకు మెడికల్ కిట్లు,మొక్కల పంపిణీ..

**పార్వతీపురం మన్యం జిల్లా:** సమాజ సేవలో నిరంతరం ముందుంటూ ఆరోగ్యం, విద్య, పర్యావరణ పరిరక్షణ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న యువశక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సాలూరు పట్టణంలోని చిన్న బజారు సమీపంలోని శ్రీ వెంకట విద్యాగిరి స్కూల్ లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కోడూరు సాయి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యువశక్తి ట్రస్ట్ వారు విద్యార్థులకు మెడికల్ కిట్లు, మొక్కలు పంపిణీ చేయడంతో పాటు చాక్లెట్లు, బిస్కెట్లు అందజేశారు. యువశక్తి చారిటబుల్ ట్రస్ట్ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య, పర్యావరణం, సామాజిక చైతన్యం వంటి అంశాలపై నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించుకుంటోందని పలువురు కొనియాడారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని సేవా కార్యక్రమాలతో అనుసంధానించడం ట్రస్ట్ సామాజిక బాధ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.




**ఈ సందర్భంగా డాక్టర్ కోడూరు సాయి శ్రీనివాసరావు మాట్లాడుతూ:** దేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని సేవా కార్యక్రమాల ద్వారా భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. దేశభక్తితో సాలూరు వీధుల్లో కాలేజ్ విద్యార్థులతో శ్రీ వెంకట విద్యా గిరి పాఠశాల నుండి మెయిన్ రోడ్ కన్యాక పరమేశ్వరీ ఆలయం వరకు ర్యాలీ,చేస్తూ జైహింద్, భరత్ మాతకీ జై అనే నినాదలతో సాలూరు పట్టణాన్ని హోరెట్టించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, పాఠశాల సిబ్బంది ఈశ్వరమ్మ, రమ, అరుణ, విజయ, గీత, విజయలక్ష్మి, యశోద, ప్రవళిక, గులిపల్లి మల్లేష్, రామకృష్ణ, కిషోర్, యువశక్తి చారిటబుల్ ట్రస్ట్ మండల వర్కింగ్ కోఆర్డినేటర్ జి.భాస్కరరావు, ట్రస్ట్ సభ్యులు మల్లేశ్వరి, డానియల్, లక్ష్మితో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గడ్డిఅన్నారం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి



■ కాంగ్రెస్ నేత మద్దెల సునీల్ బాబు

**గడ్డిఅన్నారం:** గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్‌లో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ దేవాలయాన్ని గడ్డిఅన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల సునీల్ బాబు శనివారం సందర్శించారు. ఆలయ కమిటీ చైర్మన్ చందర్ మరియు నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మూర్తి యాదవ్ ల ఆహ్వానం మేరకు ఆయన ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అమ్మవారి కృపాక టాక్షాలు, ఆశీస్సులు గడ్డిఅన్నారం డివిజన్ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని తాను ప్రార్థించినట్లు సునీల్ బాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# నేడు బెజ్జూర్ మండలాభివృద్ధి కార్యాలయంలో ప్రజావాణి

■ ఎంపీడిఓ ప్రవీణ్ కుమార్.....

**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా, బెజ్జూర్ మండలం కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన వారు తమ సమస్యల పరిష్కరానికి ప్రజావాణిలో దరఖాస్తూలు సమర్పించాలని కోరారు.



# భక్తిశ్రద్ధలతో నల్ల పోచమ్మ అమ్మవారి పూజలు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి ఘనస్వాగతం ఆలయ అభివృద్ధిపై స్థానిక నాయకులతో చర్చ



**సదాబాద్:** స్థానిక సదాబాద్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజ లు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవనీయులైన ఎ మ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. సదాబాద్ మాజీ వార్డు మె ంబర్, బ్రస్ సదాబాద్ డివిజన్ నాయకుడు ఎ. నరసింహ నేతృత్వంలో ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కి మంగళవాయిద్యాలు, పూర్ణకుంభ ంతో ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక నేతలు ఘనస్వాగతం పలికారు.

అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం పలికారు.

**హాజరైన ప్రముఖులు:** ఈ పూజా మహోత్సవంలో ఎమ్మెల్యే తో పాటు ఠాగూర్ లక్ష్మణుడు (కొమ్ము మదు), పోచమ్మ మందిర కమిటీ ప్రెసిడెంట్ కొమ్ము శేఖర్, కమిటీ ప్రతినిధులు, స్థానిక ముఖ్య నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**సమస్యల పరిష్కారానికి హామీ:** ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో స్థానిక నాయకులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆలయ కమిటీ ఎదుర్కొంటున్న సమస్యలు, ఆలయ అభివృద్ధి పనులు మరియు సదాబాద్ పరిధిలోని ప్రజా సమస్యలను నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ, సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తానని, ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు

# సాలూరులో ఆకట్టుకున్న పాటల పోటీలు!



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు టౌన్,** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తరాంధ్ర జిల్లాస్థాయి తెలుగు సినిమా పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. విజయనగరం, పార్వతీపురం, విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. సాలూరు తహసిల్దార్ కార్యాలయం ప్రా ంగణంలో రిటైర్డ్ ఎన్జీవో భవనంలో కబీర్ షా అండ్ పార్టీ అమృత వర్షిణి ఆధ్వర్యంలో శని వారం ఉదయం 11 నుండి నాలుగు గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దివం గత అమలాపురం కామేశ్వరి దేవి జ్ఞాపకార్థం వారి భర్త అమలాపురం కన్నారావు జ్ఞాపికలను బహుకరించారు. న్యాయ నిర్నేతలు గా రిటైర్డ్ ఏఎస్ఐ విజయనగరం ఎం రామారావు వ్యవహరించారు. జరజాపు ఈశ్వరరావు,ఎస్. కే.బాషా, సారిపాక రాంప్రసాద్, చందు, నరసింగరావు, కబీర్ షా అండ్ పార్టీ తదితరులు పాల్గొన్నారు. తమ గానంతో గాయకులు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. తదుపరి దాతలు సహకారంతో విజేతలకు బహుమతులు అందించారు.

# ధర్వేశిపురంలో ఘనంగా 301 కుండల బోనాల సమర్పణ



**గుర్రంపోడు:** నల్గొండ జిల్లా ధర్వేశిపురంలోని రేణుక ఎల్ల మ్మ తల్లి దేవాలయంలో కుమ్మరి సంఘం ఆధ్వ ర్యంలో ఆదివారం బోనాల సమర్పణ మహో త్సవం అత్యంత వైభవంగా జరిగింది. కుమ్మరి సంఘం ప్రతినిధులు, భక్తులు సంప్రదాయబ ద్ధంగా 301 మట్టి కుండల బోనాలను అమ్మ వారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సుమారు 3,000 మంది కులబాంధవులు పాల్గొన్న ఈ శోభాయాత్రలో శివసత్తుల పూన కాలు, పోతురాజుల విన్యాసాలు, డోలు వాయి ద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తిశ్రద్ధల నడుమ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

కుమ్మరులకు పూజారుల హక్కులు కల్పించాలి ఈ సందర్భంగా ప్రముఖులు ఆకారపు మల్లేశం మాట్లాడుతూ, గ్రామ దేవతల వద్ద పూజారులుగా సేవలందిస్తున్న కుమ్మరులకు హక్కులు కల్పించే జీవోల సాధన కోసం ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ, కుమ్మరి కార్పొరేషన్‌కు ?300 కోట్ల బడ్జెట్ కేటాయించి ఆదుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా మట్టి పాత్రల వాడకాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు టి.కె. శ్రీనివాస్, నాగపురి నాగేష్, ఎగిరిశెట్టి వీరన్న, నల్గొండ జిల్లా అధ్యక్షుడు రాధారావు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి గంగాధరి వెంకటేశ్వర్లు, ఆరు నియోజకవర్గాల అధ్యక్షులు, ఉత్సవ కమిటీ చైర్‌పర్సన్ ఎగిరిశెట్టి అనిత-శ్రీశైలం, వైస్ చైర్‌పర్సన్లు ఆమంచి అనిత, మాధవి మరియు వివిధ జిల్లాల

# వాయిస్ ట్రస్ట్ ఆద్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**పార్వతీపురం మన్యం జిల్లా:** భారతదేశ జెండాను తిరంగా లేదా త్రివర్ణ పతాకం అని పిలుస్తారు. పైభాగంలో కషాయం మధ్య భాగంలో తెలుపు క్రింద భాగంలో ఆకుపచ్చ మధ్యలో తెలుపు రంగు గడి మీద నీలం రంగులో 24 ఆకులతో అశోక చక్రం ఉంటుంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పింగళి వెంకయ్య త్రివర్ణ పతాకాన్ని తీర్చిదిద్దారు.

1947 జూలై 22న అధికారకంగా ఆమోదింపబడింది. గుడి, మసీద్, చర్చ్ 3 చోట్ల సాలూరు వాయిస్ ట్రస్ట్ అధ్యక్షుడు బెవర నాగార్జున ఆద్వర్యంలో వినూత్న రీతిలో జరిగింది. స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకార్థం మొక్క లను అందించారు.

మతాలు వేరైనా మాన వత్వం ఒక్కటే అనేలా సాలూరు వాయిస్ ట్రస్ట్ చాటి చెప్పింది. ఈ కార్యక్రమంలో దేశమ్మ తల్లి ఆలయ ధర్మకర్త శివాజీ, ఫాదర్ థామస్ మహమ్మద్ అలీ అలాగే ప్రార్థన స్థలాల ప్రతిని ధులు వాయిస్ ట్రస్ట్ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం నాడే మహిళ ఆత్మహత్యాయత్నం బాధాకరం

● మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**సూర్యాపేట:** మున్సిపాలిటీలో అనేక ఏళ్లుగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికురాలు పులి రత్తమ్మ, ఆమె కూతురు జ్యోతి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మున్సిపల్ కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకొని రత్తమ్మ ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం బాధాకరమన్నారు.

కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రత్తమ్మను ఆదివారం ఆయన పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ?ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి విధుల్లో ఉన్న కార్మికుల సర్వీస్ రికార్డులను పక్కనబెట్టి, జీతాలు ఇవ్వకుండా వేధింపులకు గురిచేయడం వల్లే ప్రాణాలకు తెగించే పరిస్థితి వచ్చిందన్నారు.

14 ఏళ్లుగా సేవలు అందిస్తున్న కూతురు జ్యోతికి కూడా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్న మున్సిపల్ యంత్రంగం, నిరుపేద కార్మికుల పొట్టకొట్టడం తగదన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకుని, రత్తమ్మ కుటుంబానికి ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, కౌన్సిలర్ చీమ నరేష్ బాబు, గట్ల కోటేశ్వరరావు, సంపేట ఉపేందర్, బత్తుల ఉపేందర్, సోమపొంగు రాజు, మాదాల ఉపేందర్,చీమ శ్రీను, చలిగంటి లక్ష్మణ్, నేలవెల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు

# బీటీ రోడ్ల నిర్మాణంలో జాప్యంపై చర్యలు తీసుకోవాలి

**జనసేన నాయకుడు రేగు మహేశ్వరరావు డిమాండ్**





**పార్వతీపురం సాలూరు టౌన్,**
పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలంలో శంకుస్థాపనలు చేసినప్పటికీ బీటీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై జనసేన నాయకుడు రేగు మహేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

మక్కువ మండలంలోని బోగిజల గ్రామం నుంచి సిరివర, చిలకమండింగి గ్రామాల వరకు సుమారు 19 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి సంబంధించి పనులకు శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటివరకు రోడ్డు నిర్మాణ పనులు పూర్తికాలేదని ఆయన తెలిపారు. 2024 డిసెంబర్ 20న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగినట్లు పేర్కొన్నారు.

ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాల్సిన రహదారుల పనులు ముందుకు సాగకపోవడంతో గ్రామీణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రేగు మహేశ్వరరావు అన్నారు. అలాగే మక్కువ మండలంలోని మరో రహదారి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలపై కూడా అనుమానాలు ఉన్నాయని, దీనిపై అధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరారు.

రోడ్ల నిర్మాణానికి కేటాయించిన నిధుల వినియోగం, పనుల పురోగతి, బిల్లుల చెల్లింపులపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలు జరిగినట్లు తేలితే సంబంధిత పంచాయతీరాజ్, ఉపాధి హామీ, ఐటీడీఏ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు నాణ్యమైన రహదారులు అందేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

# కరాటే రింగ్‌లో చిన్నారుల సత్తా..

## బెల్ట్ టెస్టింగ్ వేడుకల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ వీరులకు సత్కారం



**ఎల్‌బీనగర్ ప్రతినిధి**
ఎల్‌బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్‌లో కరాటే విద్యార్థుల కలర్ బెల్ట్ టెస్ట్ మరియు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. యోధ గోజూ–ర్యూ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక వేడుకలో దాదాపు 50 మందికి పైగా చిన్నారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బెల్ట్ టెస్టింగ్ పోటీలలో విద్యార్థులు తమ అద్భుతమైన మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాలను, మెరుపులాంటి ఆత్మరక్షణ ప్రదర్శనలను చాటి వీక్షకులను ఎంతగానో కట్టిపడేశారు. అనంతరం నిర్వహించిన ప్రధాన సభలో, ఇటీవలే ప్రతిష్టాత్మక "గిన్నిస్ వరల్డ్ రికార్డ్" సాధించి అంతర్జాతీయ స్థాయిలో తెలుగు నేల ఖ్యాతిని చాటిన అకాడమీ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అధికారిక సర్టిఫికెట్లు మరియు ప్రత్యేక మెడల్స్ అందించి ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా మరియు నిర్వాహకులుగా పీఎం రాము, కరాటే అకాడమీ యోధ గుజారియో మాస్టర్ బి. రాము, ఏ. సతీష్, టీ. సంజీవ్, కే. అరుణ్ కుమార్ తదితరులు పాల్గొని విజేతలను పురస్కారాలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

చిన్నారులు చిన్నతనం నుంచే కరాటే, మార్షల్ ఆర్ట్స్ వంటి ఆత్మరక్షణ విద్యల ను నేర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఏకాగ్రత, క్రమశిక్షణ మరియు ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు.

లిగి న్నిస్ రికార్డు సాధించి ప్రాంతం పేరును అంతర్జాతీయ వేదికపై నిలబెట్టిన విద్యార్థులను, వారికి అద్భుత శిక్షణ ఇచ్చిన మాస్టర్లను వారు ప్రత్యేకంగా శ్లాఘించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, మార్షల్ ఆర్ట్స్ ప్రేమి కులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మురికి కాలువ శుభ్రం చేస్తుండగా బయటపడ్డ బంగారు కడ్డీలు, అరుదైన నాణేలు.. విలువ రూ.98 కోట్లు





బెల్జియంలో అరుదైన ఘటన జరిగింది. ఒక మురికి కాలువలో కార్మికులు శుభ్రం చేస్తుండగా అత్యంత ఖరీదైన బంగారు కడ్డీలు, అరుదైన నాణేలు లభించాయి. వాటి విలువ రూ.98 కోట్లు ఉంటుందని అంచనా. ఈ ఘటన ఇటీవల బెల్జియం, బ్రస్సెల్స్ సమీపంలోని డెండర్‌మోండో ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ఒక బిల్డింగు వద్ద పునరుద్ధరణ, నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా కార్మికులు ఒక మురికి కాలువలో దిగి పని చేస్తుండగా, వారికి మొదట కొన్ని నాణేలు లభించాయి. అవి 1 యూరో నాణేలు.

ఇవి చాలా పాతకాలం నాటివి అయినప్పటికీ సాధారణమైనవే అని భావించారు. అలా కాలువలో తవ్వుకుంటూ వెళ్తుండగా మరిన్ని నాణేలు దొరికాయి. అలాగే, భారీ ఎత్తున బంగారు కడ్డీలు కూడా లభించాయి. 49 పెద్ద బంగారు కడ్డీలు, బకెట్ నిండా బంగారు నాణేలు, ఇతర అరుదైన నాణేలు లభించాయి. ఇలా భారీ నిధి బయటపడటంతో అక్కడి మేనేజర్లు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఆ బంగారు నిధిని స్వాధీనం చేసుకున్నారు. వాటిని అత్యంత భద్రత కలిగిన ప్రభుత్వ గదికి తరలించి, తాళం వేశారు. అక్కడ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఈ నిధికి సంబంధించిన ఫొటోల్ని పోలీసులు, స్థానిక అధికారులు మీడియాకు వెల్లడించారు. వాటి అన్నింటి విలువ రూ.98 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఈ నిధులు దొరికిన బిల్డింగ్ సీపీ డబ్ల్యూ ఊస్ట్–వ్లాండెరెన్ అనే చారిటీ సంస్థకు చెందిందని అధికారులు అన్నారు.

ప్రస్తుతం ఇక్కడ నిధి దొరికింది అనే సమచారం బయటకు రావడంతో ఈ ప్రాంతంలో ఇతరులు తవ్వకాలు చేపట్టే అవకాశం ఉంది. అందుకే ఈ ప్రాంతం చుట్టూ కంచె ఏర్పాటు చేసినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక్కడ ఎవరూ తవ్వకాలు చేపట్టకూడదని, లోపలికి అనుమతి లేకుండా ఎవరూ ప్రవేశించకూడదని ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్మాణ స్థలం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు

# మహిళా కానిస్టేబుల్ శ్రీలతకు 'కఠిన సేవా పతకం'



**గగన్ రాయ్, పాత్రికేయుడు**
కాగజ్‌నగర్, వెలుగు (కాగజ్‌నగర్ రూరల్): కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ శ్రీలతకు ప్రతిష్టాత్మక 'కఠిన సేవా పతకం' లభించింది. శాంతి భద్రతల పరిరక్షణలో చూపిన ప్రతిభ, కష్టసాధ్యమైన ప్రాంతాల్లో అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మహిళా కానిస్టేబుల్ శ్రీలత ఈ పతకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుల్ శ్రీలతను పోలీస్ ఉన్నతాధికారులు, తోటి సిబ్బంది అభినందించారు.

# సీఎం పర్యటనలో కనిపించని కొండా సురేఖ.. కారణమేంటీ..!



**వరంగల్** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ పర్యటనలో మంత్రి కొండా సురేఖ కనిపించ పోవడం చర్చనీయాంశంగా మారింది. ఆదివా రం మూడు జిల్లాలను చుట్టేసిన సీఎం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా.. ఏ ఒక్క వేదికపై కూడా సురేఖ ఆసీనులు కాలేదు. అం తేకాదు దేవదాయ శాఖ మంత్రి అయిన ఆమె లేకుండానే మేడారం అభివృద్ధి పనులను పర్య వేక్షించారు సీఎం. దాంతో, రాజకీయంగా అం తర్గత విభేదాల కారణంగానే మినిస్టర్ సురేఖ హాజరు కాలేదనే ప్రచారం జరుగుతోంది.

కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య అంతర్గత విబేదాలు ఇటీవల తరచూ బయటపడుతూనే ఉన్నాయి. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మధ్య వర్గపోరు.. ఇక కాంగ్రెస్‌లో ఫిరాయింపులను, పాలన తీరును విమర్శించే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం తెలిసిందే. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కీలక నాయకు రాలైన కొండా సురేఖ సైతం పార్టీపై కాసింత అసంతృప్తితోనే ఉన్నట్టు సమాచారం

# సినీ నటుడు బండ్ల గణేష్ కుమార్తె వివాహ వేడుక





● పాల్గొన్న చిన్న శ్రీను, కుమార్తె సిరి సహస్ర,అల్లుడు ప్రదీప్ నాయుడు

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు టౌన్,**
హైదరాబాద్ జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్ విస్పర్ వ్యాలీలోని జే.ఆర్.సి కన్వెన్షన్స్ లో టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ కుమార్తెకు, చిలుకూరి శ్రీనివాస్ కుమారుడికి ఆదివారం నిర్వహించిన వివాహ వేడుకలో విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆత్మీయంగా కలిసి ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఆనందాలతో నిండాలని ఆకాంక్షించారు.

ఈ వివాహ వేడుకలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ , మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ , చిన్న శ్రీను కుమార్తె సిరమ్మ, అల్లుడు ప్రదీప్ నాయుడు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# కిష్టాపూర్ కేజీబీవీ అభివృద్ధి పనుల పరిశీలన



● అదనపు కలెక్టర్ చంద్రయ్య

**ఉమ్మడి ఆదిలాబాద్ :**
మంచిర్యాల జిల్లా (ఉమ్మడి ఆదిలాబాద్ )లోని జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామ సమీపాన ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో రూ. 50 లక్షలతో జరుగుతున్న డార్మెటరీ, మూత్రశాలలు, సెప్టిక్ ట్యాంకు నిర్మాణ పనులను ఆదివారం మధ్యాహ్నం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య పరిశీలించారు. పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు.

అనంతరం పాఠశాల వంటశాలను పరిశీలించారు.

వంటకు ప్రస్తుతం ఉన్న 4 సిలిండర్లు సరిపోవడం లేదని, అదనంగా మరో 4 సిలిండర్లు కావాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిణి ఎం. శ్రీవాణి అదనపు కలెక్టర్ కు విన్నవించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ బానావత్ రాజేందర్, సర్పంచ్ వాసాల నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బండ్ల గణేష్ కూతురు వివాహానికి హాజరైన కేటీఆర్



**హైదరాబాద్** హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రముఖ టాలీవుడ్ ప్రొడ్యూ సర్, యాక్టర్ బండ్ల గణేష్ కూతురు జనని వివాహం సూర్యతేజతో జరుగు తున్న విషయం తెలిసిందే.

ఈ వివాహ వేడుకకు ఇరు కుటుంబాలకు చెందిన బంధువులు, స్నేహి తులతోపాటు సినీ, రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. సంప్రదాయబద్ధంగా వేదమంత్రాల నడుమ వైభవంగా జరుగుతున్నజనని, సూర్య తేజ వెడ్డింగ్ ఈవెంట్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తోపాటు పలువురు నేతలున్నారు

# నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మండల ప్రజావాణి

**నిర్వహణకు రైతు వేదికలను ఉపయోగించుకోవాలి**
**ప్రజావాణి రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి**

హైదరాబాద్,
రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17వ తేదీ సోమవారం నుంచి మొట్ట మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అవసరాన్ని బట్టి రైతు వేదికలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి ఎంపీడీవోలకు ఒక ప్రకటనలో సూచించారు. రాష్ట్రంలో పలు మండలాలలో ఎంపీడీవో కార్యాలయాలలో తగినంత చోటు లేదన్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ



మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి రైతు వేదికలలో మండల ప్రజావాణి నిర్వహణకు అనుమతించాలని కోరిన వెంటనే మంత్రి అందుకు సమ్మతిని తెలిపారని చిన్నారెడ్డి వివరించారు. ఈ నేపథ్యంలో మండల ప్రజావాణి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్రంలోని అన్ని మండలాల ఎంపీడీవోలు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని అవసరమైన వారు రైతు వేదికలను మండల ప్రజావాణి కోసంఉపయోగించుకోవాలని చిన్నారెడ్డి పేర్కొ న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మండ లాల ఎంపీడీవోలకు ఇటీవల ప్రజా భవన్ లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సూచి ంచిన విధంగా అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని దరఖాస్తుదారులకు అన్ని రకాల కనీస సౌకర్యాలు కల్పించాలని, మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించాలని చిన్నారెడ్డి పిలు పునిచ్చారు.

# శ్రావణ మాసంలో నాన్‌వెజ్ ఎందుకు తినకూడదు

## ఆధ్యాత్మికతతో పాటు ఆరోగ్య కారణాలివే

శ్రావణ మాసంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ఇళ్లలో వ్రతాలు, ఉపవాసాలతో ఆధ్యాత్మిక వాతావరణం కనిపిస్తుంది. అయితే ఈ సమయంలో చాలామంది మాంసా హారానికి దూరంగా ఉంటారు. ఈ సంప్రదాయం వెనుక ఆధ్యాత్మిక విశ్వాసంతో పాటు ఆరోగ్యపరమైన కారణాలు కూడా ఉన్నాయని పండితులు చెబుతున్నారు.హిందూ సంప్రదాయంలో శ్రావణ మాసానికి ప్రత్యేక స్థానం ఉంది. శివుడు, పార్వతీ దేవి, విష్ణువులను ఆరాధిస్తూ భక్తులు ఈ నెలలో వివిధ పూజలు, వ్రతాలు నిర్వహిస్తారు. ముఖ్యంగా సోమవారాల్లో శివుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేస్తారు. శుక్రవారాల్లో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు. నాగ పంచమి, రక్షాబంధన్, శ్రీకృష్ణ జన్మాష్టమి వంటి ముఖ్యమైన పర్వదినాలు కూడా ఈ కాలంలోనే వస్తాయి.




**మాంసాహారానికి ఎందుకు దూరంగా ఉంటారు?**

శ్రావణ మాసంలో మాంసాహారం తీసుకోకపోవడానికి ప్రధానంగా రెండు కోణాలను ప్రస్తావిస్తారు. ఒకటి ఆధ్యాత్మిక విశ్వాసం, మరొకటి ఆహారపు అలవాట్లకు సంబంధించిన ఆరోగ్యపరమైన కారణాలు. శ్రావణ మాసాన్ని శివుడికి అంకితమైన పవిత్ర కాలంగా భావిస్తారు. ఈ సమయంలో పూజలు, వ్రతాలు, ధ్యానంపై ఏకాగ్రత కోసం సాత్విక ఆహారం తీసుకోవాలని సంప్రదాయాలు సూచిస్తాయి.ఆధ్యాత్మిక విశ్వాసాల ప్రకారం.. మాంసాహా రం తామసిక ఆహారంగా భావించి దూరంగా ఉంటారు. ఇది బద్ధకం, చంచలత్వం వంటి భావాలను పెంచుతుందని కొన్ని సంప్రదాయాలు చెబుతాయి. మాంసాహారాన్ని పక్కన పెట్టి కూరగాయలు, పండ్లు, పప్పులు, ధాన్యాలు వంటి తేలికపాటి ఆహారాన్ని తీసుకోవాలని పండితులు చెబుతారు.మరోవైపు శ్రావణ మాసం సాధారణంగా వర్షాకాలంతో ముడిపడి ఉంటుంది. ఈ సమయంలో తేమ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణశక్తి చాలా బలహీనంగా ఉంటుం ది.మాంసాహారం అరగడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఇది కడుపులో ఇన్ఫెక్షన్లు, అజీర్తి సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల ఈ కాలంలో తేలికపాటి సాత్విక ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది.

**ఆధ్యాత్మికతతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యం**

శ్రావణ మాసంలో ఉపవాసాలు, వ్రతాలు చేయడం భక్తితో మాత్రమే కాకుండా మన ఆహారపు అలవాట్లను నియంత్రించుకోవడానికి కూడా ఒక అవకాశంగా భావించవచ్చు. తేలికైన, పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం, అధికంగా తినకుండా ఉం డటం, శరీరానికి తగినంత విశ్రాంతి ఇవ్వడం ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉంటుంది.

అందుకే శ్రావణ మాసంలో మాంసాహారాన్ని మానేయడం అనేది చాలామందికి ఒక ఆధ్యా త్మిక నియమం, మరికొందరికి ఆహార నియ ంత్రణలో భాగం. ప్రాంతం, కుటుంబ సంప్రదాయం, వ్యక్తిగత విశ్వాసాలనుబట్టిఈ మారుతూ ఉంటాయి.

# కొబ్బరినీళ్లు వర్సెస్ ఓఆర్ఎస్ రెండింటి మధ్య

## తేడాలేమిటి ఏయే సందర్భాల్లో వేటిని తీసుకోవాలి

వేసవిలోనైనా, శరీరంలో నీరు తగ్గినప్పుడైనా చాలామంది కొబ్బరి నీళ్లను సహజమైన హైడ్రేషన్ డ్రింక్‌గా భావిస్తారు. అయితే విరేచనాలు, వాంతులు వంటి కారణాలతో శరీరం నుంచి నీరు, లవణాలు ఎక్కువగా కోల్పోయినప్పుడు కొబ్బరి నీళ్లు సరిపోతాయా? లేక ఓఆర్ఎస్ తీసుకోవాలా ఈ రెండింటి ప్రయో జనాలు వేర్వేరుగా ఉంటాయని నిపుణుల సూచనలు చెబుతున్నాయి. కొబ్బరి నీళ్లలో పొటాషియం, మెగ్నిషియం, కాల్షియం, విటమిన్ సి, సహజ చక్కెరలు, అమైనో ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు ఉంటాయి. అందుకే సాధారణ రోజువారీ హైడ్రేషన్‌కు కొబ్బరి నీళ్లు మంచి ఎంపికగా ఉంటాయి. ముఖ్యంగా వేడి వాతావరణంలో, స్వల్ప వ్యాయామం తర్వాత లేదా ఆకలి తక్కువగా ఉన్నప్పుడు కొబ్బరి నీళ్లు శరీరానికి ద్రవాలను అందించడంలో సహాయపడతాయి. అయితే కొబ్బరి నీళ్లను ఓఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా భావించడం సరికాదు. కొబ్బరి నీళ్లలో పొటాషియం ఎక్కువగా ఉండగా, సోడియం పరిమాణం తక్కువగా ఉంటుంది. మరోవైపు ఓఆర్ఎస్‌లో సోడియం, గ్లూకోజ్, పొటాషియం, క్లోరైడ్, సిట్రేట్ వంటి ఎలక్ట్రోలైట్లు శాస్త్రీయంగా నిర్దిష్ట నిష్పత్తిలో ఉంటాయి. శరీరంలో నీరు, లవణాలు గణనీయంగా తగ్గినప్పుడు వేగంగా శోషణకు గురయ్యేందుకు ఓఆర్ఎస్‌ను ప్రత్యేకంగా రూపొందించారు.




**డీహైడ్రేషన్ ఉంటే..**

విరేచనాలు, వాంతులు, జ్వరం లేదా అధికంగా చెమట పట్టడం వంటి పరిస్థితుల్లో శరీరం నుంచి నీటితోపాటు ముఖ్యమైన ఎలక్ట్రోలైట్లు కూడా బయటకు వెళ్తాయి. ముఖ్యంగా విరేచనాలు, వాంతుల కారణంగా ఏర్పడే స్వల్ప నుంచి మోస్తరు డీహైడ్రేషన్‌లో ఓఆర్ఎస్ కీలకంగా పనిచేస్తుంది. ఇందులోని సోడియం–గ్లూకోజ్ కలయిక పేగుల్లో నీటి శోషణను మెరుగుపరచి శరీరంలో కోల్పోయిన ద్రవాలను తిరిగి భర్తీ చేయడంలో సహాయపడుతుంది. విరేచనాల సమయంలో కొబ్బరి నీళ్లు మాత్రమే తాగడం ద్వారా కోల్పోయిన నీరు, ఎలక్ట్రోలైట్లను పూర్తిగా భర్తీ చేయలేరు. అందువల్ల ఇలాంటి సందర్భాల్లో ఓఆర్ఎస్‌నే ప్రధానంగా ఉపయోగించాలి. ఆహార విషబాధ లేదా వాంతులతో అధికంగా ద్రవాలు కోల్పోయినప్పుడు కూడా ఓఆర్ఎస్ ఉపయోగపడుతుంది. తీవ్రమైన డీహైడ్రేషన్‌ను నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్య సమస్యలు మరింత తీవ్రం అవుతాయి. అయితే ఆరోగ్యంగా ఉన్న వ్యక్తికి రోజువారీ ద్రవ అవసరాలను తీర్చుకోవడానికి కొబ్బరి నీళ్లు ఉపయోగపడతాయి. సహజమైన రుచి ఉండటం, పొటాషియం వంటి ఖనిజాలు లభించడం వల్ల చాలామందికి ఇది సులభంగా తాగగలిగే హైడ్రేషన్ డ్రింక్‌గా ఉంటుంది. స్వల్ప వ్యాయామం తర్వాత లేదా ఎండలో ఎక్కువసేపు ఉన్నప్పుడు కూడా కొబ్బరి నీళ్లు ఉపయోగకరంగా ఉంటాయి.

**ప్యాకేజ్డ్ కొబ్బరి నీళ్లు వద్దు..**

కొబ్బరి నీళ్ల విషయంలో పరిమాణంతో పాటు వాటి నాణ్యతను కూడా గమనించాలి. తాజా కొబ్బరి నీళ్లతో పోలిస్తే కొన్ని ప్యాకేజ్డ్ ఉత్పత్తుల్లో ఖనిజాల పరిమాణం తక్కువగా ఉంటుంది. అలాగే నిల్వ కాలం పెంచేందుకు కొన్ని ఉత్పత్తుల్లో అదనపు చక్కెరలు లేదా ఇతర పదార్థాలు ఉండే అవకాశం ఉంటుంది. అందువల్ల వీలైనప్పుడు తాజా కొబ్బరి నీళ్లను ఎంచుకోవడం మంచిది. అయితే కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు కొబ్బరి నీళ్లను జాగ్రత్తగా తీసుకోవాలి. కిడ్నీ వ్యాధి, దీర్ఘకాలిక కిడ్నీ సమస్యలు, రక్తంలో పొటాషియం అధికంగా ఉండటం లేదా పొటాషియం తీసుకోవడంపై పరిమితులు ఉన్నవారు వైద్యుల సూచన లేకుండా ఎక్కువగా కొబ్బరి నీళ్లు తీసుకోవడం మంచిది కాదు. సాధారణ హైడ్రేషన్ కోసం కొబ్బరి నీళ్లు ఉపయోగపడతాయి. కానీ విరేచనాలు, వాంతులు లేదా ఇతర కారణాలతో శరీరంలో నీరు, లవణాలు గణనీయంగా తగ్గినప్పుడు కొబ్బరి నీళ్లు ఓఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం కావు. అలాంటి సందర్భాల్లో సరైన మోతాదులో ఓఆర్ఎస్ ను తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన ద్రవాలు, ఎలక్ట్రోలైట్లను సమర్థంగా భర్తీ చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# ఉప్పు ఎక్కువగా తింటే శరీరంలో కాల్షియం లోపిస్తుందా

ఉప్పు మన రోజువారీ ఆహారంలో తప్పని సరిగా ఉండే పదార్థం. ఏ వంటలోనైనా ఉప్పు లేకపోతే అసలు రుచే ఉండదు. అందుకే 'అన్నేసి చూడు.. నన్నేసి చూడు' అని ఉప్పు గర్విస్తుందని పెద్దలు చెబుతుంటారు. ఉప్పు నాడీవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే ఈ ఉప్పును అధికంగా తింటే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు వాచ్చరిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. రోజుకు 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పు తీసుకోవడం ఆరోగ్యకరం. అధిక ఉప్పు వాడకం రక్తపోటును పెంచుతుంది. గుండె సమస్యలకు, కిడ్నీ సమస్యలకు దారితీస్తుంది. అంతేకాకుండా అధికంగా ఉప్పు తీసుకోవడంవల్ల శరీరంలో ఉన్న కాల్షియం మూత్రం ద్వారా ఎక్కువగా బయటకు వెళ్తుంది. దాంతో కాల్షియం లోపం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కాల్షియం ఎముకలు, దంతాల బలానికి చాలా అవసరం. కాబట్టి ఉప్పు ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కాల్షియం తగ్గి,



ఎముకల బలహీనతకు దారితీస్తుంది. ఈ ఎముకల బలహీనత అనేది ముఖ్యంగా ఇప్పటికే కాల్షియం లోపం ఉన్నవారిలో, వృద్ధుల్లో, మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. అయితే ఈ సమస్య ఉన్నవాళ్లు ఉప్పును పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. మితంగా తీసుకుంటే ఎలాంటి సమస్య ఉండదు. అదేవిధంగా పాలు, పెరుగు, ఆకుకూరలు వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. సరైన ఆహార అలవాట్లు పాటిస్తే ఉప్పువల్ల వచ్చే కాల్షియం లోపాన్ని తగ్గించుకోవచ్చు.

# రోజూ నాలుగు తులసి ఆకులు

## ఆరోగ్యానికి నిజంగా మేలు చేస్తాయా

తులసి మొక్క దాదాపు ప్రతి ఇంట్లోనూ కనిపిస్తుంది. ఆధ్యాత్మికంగానే కాకుండా, ఆరోగ్య పరంగా కూడా తులసికి ప్రత్యేకమైన స్థానం ఉంది. తులసి ఆకులను ఎన్నో ఏళ్లుగా ఆయుర్వేదం, సంప్రదాయ వైద్య విధానాల్లో ఉపయోగిస్తున్నారు. అయితే ఉదయాన్నే పరగడుపున నాలుగు తులసి ఆకులు తింటే అన్ని వ్యాధులు నయమవుతాయని చెప్పడం శాస్త్రీయంగా సరైనది కాదు. కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉండొచ్చు కానీ, తులసిని వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయంగా భావించకూడదు.



**తులసిలో ఎలాంటి పోషకాలు ఉంటాయి?**

తులసి ఆకుల్లో విటమిన్లు, ఖనిజాలు, యూజినాల్ వంటి సహజ మొక్కల సమ్మేళనాలు ఉంటాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు కూడా ఉంటాయి. ఇవి శరీర ఆరోగ్యానికి కొంతమేర ఉపయోగపడవచ్చు. అయితే ఏదైనా అనారోగ్యానికి తులసిని మాత్రమే చికిత్సగా ఉపయోగించకూడదు.

**జీర్ణక్రియకు తులసి ఉపయోగపడుతుందా**

తులసిని సంప్రదాయంగా జీర్ణక్రియకు ఉపయో గిస్తారు. కొంతమందిలో కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి చిన్నపాటి సమస్యలకు ఇది ఉపశమనం కలిగించవచ్చు. అయితే మలబద్ధకం లేదా ఇతర జీర్ణ సమస్యలను తులసి మాత్రమే పూర్తిగా నయం చేస్తుందని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు.

**దగ్గు, జలుబు తగ్గుతాయా**

దగ్గు, జలుబు, శ్వాస సంబంధిత సమస్యల కోసం తులసిని ఆయుర్వేదంలో చాలాకాలంగా ఉపయోగిస్తున్నారు. తులసిలోని కొన్ని సహజ సమ్మేళనాలకు యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉండొచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే తీవ్రమైన దగ్గు, ఆస్తమా లేదా శ్వాస సంబం ధిత ఇన్ఫెక్షన్లకు తులసి కషాయం లేదా ఆకులను వైద్య చికిత్సకు బదులుగా ఉపయోగించకూడదు.

**రోగనిరోధక శక్తిని పెంచుతుందా**

తులసిలో ఉండే సహజ మొక్కల సమ్మేళనాలు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గించడంలో సహాయపడవచ్చని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అందువల్ల తులసిని సమతుల్యమైన ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. అయితే తులసి తింటే రోగనిరోధక శక్తి ఒక్కసారిగా పెరిగిపోతుందని చెప్పలేం.

**ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుందా**

తులసిని సంప్రదాయంగా ఒత్తిడిని తగ్గించడానికి ఉపయోగిస్తారు. కొన్ని పరిశోధనల్లో తులసి ఒత్తిడి, ఆందోళన లక్షణాలను తగ్గించడంలో కొంత ప్రయోజనం ఉండొచ్చని సూచనలు ఉన్నాయి. అయితే దీనిపై మరింత పరిశోధన అవసరం. తులసిని మితంగా ఆహారంలో భాగంగా తీసుకోవడం మంచిది.

**రోజూ నాలుగు తులసి ఆకులు తినవచ్చా?**


ఆరోగ్యంగా ఉన్నవారు సాధారణంగా ఆహారంలో భాగంగా కొద్దిమొత్తంలో తాజా తులసి ఆకులను తీసుకోవచ్చు.

అయితే రోజూ తప్పనిసరిగా నాలుగు తులసి ఆకులు తినాల నే వైద్య నియమం లేదు. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితి భిన్నంగా ఉంటుంది. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, ఏదైనా అనారోగ్యానికి చికిత్స తీసుకుంటున్నవారు లేదా క్రమం తప్పకుండా మందులు వాడేవారు తులసిని ఔషధ మోతాదులో తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# యువతలో పెరుగుతున్న హెపటైటిస్ ముప్పు

## ఆందోళన వ్యక్తం చేస్తున్న నిపుణులు

చాలా మందికి కాలేయ వ్యాధి అంటే వయసు పైబడిన వారిలో లేదా అధికంగా మద్యం సేవించే వారిలో వచ్చే సమస్యగా భావిస్తారు. అయితే ప్రస్తుతం 20, 30 ఏళ్ల వయసులో ఉన్న యువతలోనూ ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించకుండానే కాలేయం దెబ్బతింటున్న ఘటనలు పెరుగుతున్నాయి. దీనికి ఎక్కువగా నిర్లక్ష్యం చేస్తున్న కారణాల్లో వైరల్ హెపటైటిస్ ఒకటి. హెపటైటిస్‌ను చాలా వరకు నివారించవచ్చు. అలాగే అనేక సందర్భాల్లో సమర్థవంతంగా చికిత్స చేయవచ్చు. అయినప్పటికీ ఇది ఇప్పటికీ ప్రధాన ప్రజారోగ్య సమస్యగా కొనసాగుతోంది. కాలేయం ఎంతో దృఢమైన అవయవం. గణనీయమైన స్థాయిలో నష్టం జరిగినప్పటికీ కొంతకాలం వరకు సాధారణంగానే పనిచేస్తుంది. అందువల్ల హెపటైటిస్ అనేక సంవత్సరాల పాటు ఎలాంటి స్పష్టమైన లక్షణాలు లేకుండానే కొనసాగుతుంది.



**చాలా మందికి తెలియదు..**

దీర్ఘకాలిక హెపటైటిస్ బి లేదా హెపటైటిస్ సి ఉన్న చాలామందికి తమకు ఇన్ఫెక్షన్ ఉన్న విషయం తెలియకుండానే ఉంటుంది. కాలేయ వ్యాధి ముదిరి సిరోసిస్ లేదా చివరకు కాలేయ క్యాన్సర్‌కు చేరుకున్న తర్వాతే సమస్య బయటపడే పరిస్థితులు ఉంటాయి. కామెర్లు, పొత్తికడుపు వాపు, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపించే సమయానికి కాలేయానికి గణనీయమైన, కొన్ని సందర్భాల్లో తిరిగి సరిచేయలేని నష్టం అప్పటికే జరిగి ఉంటుంది. దేశంలో దీర్ఘకాలిక కాలేయ వ్యాధులకు హెపటైటిస్ బి, హెపటైటిస్ సి ముఖ్యమైన కారణాలుగా ఉన్నాయి. హెపటైటిస్ బి ప్రధానంగా ఇన్ఫెక్షన్ ఉన్న తల్లి నుంచి బిడ్డకు పుట్టిన సమయంలో సంక్రమిస్తుంది. రక్షణ లేని లైంగిక సంబంధాలు, కలుషితమైన సూదులు, ఇన్ఫెక్షన్ ఉన్న రక్తంతో సంబంధం ఏర్పడటం ద్వారా కూడా వైరస్ వ్యాప్తి చెందుతుంది.

**ఎలా వ్యాపిస్తుంది..**

హెపటైటిస్ సి ప్రధానంగా ఇన్ఫెక్షన్ ఉన్న రక్తం ద్వారా వ్యాపిస్తుంది. సురక్షితం కాని ఇంజెక్షన్లు, సరిగా శుభ్రపరచని వైద్య లేదా సౌందర్య పరికరాలు, సాధారణ రక్త పరీక్షలు అందుబాటులోకి రాకముందు చేయించుకున్న రక్త మార్పిడులు ఇందుకు కారణం అవుతాయి. పరిశుభ్రత లేని పరిస్థితుల్లో టాటూలు లేదా శరీర భాగాలకు పియర్సింగ్ చేయించుకునే యువత, ఆరోగ్య రంగంలో పనిచేసే వారు, ఒకరి కంటే ఎక్కువ మంది లైంగిక భాగస్వాములు ఉన్నవారు, మత్తు పదార్థాలను ఇంజెక్షన్ల ద్వారా తీసుకునేవారు హెపటైటిస్ బి, సి ముప్పును ఎదుర్కొనే అవకాశం ఎక్కువగా ఉంటుంది. హెపటైటిస్‌ను గుర్తించడంలో ప్రధాన సవాలు ప్రారంభ దశలో కనిపించే లక్షణాలు చాలా సాధారణంగా ఉండటమే. స్వల్ప అలసట, ఆకలి తగ్గడం, అప్పుడప్పుడు వికారం లేదా సాధారణ ఆరోగ్య పరీక్షల్లో కాలేయ ఎంజైమ్‌లు కొద్దిగా పెరగడం వంటి మార్పులను చాలామంది పెద్దగా పట్టించుకోరు. వీటిని ఒత్తిడి, జీవనశైలి లేదా ఇతర సాధారణ కారణాలకు ఆపాదిస్తారు.

**టీకా ఉందా..?**

సాధారణ కాలేయ పనితీరు పరీక్షల ఫలితాలు సాధారణంగా ఉన్నంత మాత్రాన దీర్ఘకాలిక హెపటైటిస్ లేదని పూర్తిగా నిర్ధారించలేం. అందువల్ల ముప్పు ఉన్నవారు కేవలం సాధారణ రక్త పరీక్షలపై ఆధారపడకుండా హెపటైటిస్ బి, హెపటైటిస్ సి కోసం ప్రత్యేక పరీక్షలు చేయించుకోవడం అవసరం. హెపటైటిస్ కారణంగా జరిగే కాలేయ నష్టాన్ని చాలా వరకు నివారించవచ్చు. హెపటైటిస్ బికి టీకా అందుబాటులో ఉంది. ఇది దీర్ఘకాలిక రక్షణను అందిస్తుంది. ప్రతి శిశువుకూ పుట్టిన వెంటనే హెపటైటిస్ బి టీకా ఇవ్వడం చాలా ముఖ్యమైంది. ఇంతవరకు టీకా తీసుకోని పెద్దలు కూడా, ముఖ్యంగా అధిక ముప్పు ఉన్నవారు, వైద్యుల సలహాతో టీకా తీసుకోవడాన్ని పరిగణించాలి. . కాలేయంలో వాపును తగ్గించడంతోపాటు సిరోసిస్, కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.

# వికెట్ కోసం తల్లడిల్లిన శ్రీలంక..





గాలె ఇంటర్నేషనల్ స్టేడియంలో శ్రీలంకతో మొదలైన తొలి టెస్టు మొదటి రోజు భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా మూడు సెషన్లలోనూ శ్రీలంక బౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. రోజు ముగిసే సమయానికి భారత జట్టు 73 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసి అత్యంత పటిష్ట స్థితిలో నిలిచింది. కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్ మైదానంలో చూపించిన పట్టుదల లంక బౌలర్లను తీవ్రంగా దెబ్బతీసింది.యశస్వి రనౌట్.. పడిక్కల్ చారిత్రాత్మక సెంచరీటాస్ గెలిచి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత జట్టుకు ఓపెనర్లు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. ఐతే 47 పరుగుల వద్ద యశస్వి జైస్వాల్ 32 పరుగులు చేసి దురదృష్టవశాత్తూ రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత మూడో స్థానంలో క్రీజులోకి వచ్చిన దేవదత్ పడిక్కల్ బాధ్యతాయుతంగా ఆడాడు. లంక బౌలర్లపై విరుచుకుపడుతూ అద్భుత శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి పడిక్కల్ 131 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆగ101 పరుగులు చేయగా, రెండో సెషన్‌లో 26 ఓవర్లలో వికెట్ పడకుండా 96 పరుగులు సాధించారు. ఆఖరి సెషన్‌లో 20 ఓవర్లలో వేగంగా 91 పరుగులు రాబట్టారు. శ్రీలంక బౌలర్లు రోజంతా ఒకే ఒక్క వికెట్ తీయడానికి తీవ్రంగా శ్రమించారు.అరంగేట్రం చేసిన ఆఫ్ స్పిన్నర్ కేశార నువాంత 21 ఓవర్లలో 98 పరుగులు సమర్పించుకుని వికెట్ ్ట 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున అంతర్జాతీయ టెస్టుల్లో సెంచరీ చేసిన తొలి భారతీయ బ్యాటర్‌గా ఆయన చరిత్ర సృష్టించాడు.కేఎల్ రాహుల్ సూపర్‌ఫామ్మరోవైపు సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ 77 పరుగులతో ఇన్నింగ్స్‌కు గట్టి పునాది వేశాడు. పడిక్కల్‌తో కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 150 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఐతే జట్టు స్కోరు 197 పరుగుల వద్ద ఉన్నప్పుడు తీవ్రమైన కండరాల పట్టివేత కారణంగా రాహుల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 16 పరుగులు చేసి ప్రభాత్ జయసూర్య బౌలింగ్‌లో అవుటయ్యాడు. ఆట ముగిసే సమయానికి రిషభ్ పంత్ 27 పరుగులతో పడిక్కల్ కాంబినేషన్‌లో క్రీజులో ఉన్నాడు.తొలి రోజు మూడు సెషన్లలోనూ భారత బ్యాటర్లు పరుగుల వర్షం కురిపించారు. మొదటి సెషన్‌లో 27 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 101 పరుగులు చేయగా, రెండో సెషన్‌లో 26 ఓవర్లలో వికెట్ పడకుండా 96 పరుగులు సాధించారు. ఆఖరి సెషన్‌లో 20 ఓవర్లలో వేగంగా 91 పరుగులు రాబట్టారు. శ్రీలంక బౌలర్లు రోజంతా ఒకే ఒక్క వికెట్ తీయడానికి తీవ్రంగా శ్రమించారు.అరంగేట్రం చేసిన ఆఫ్ స్పిన్నర్ కేశార నువాంత 21 ఓవర్లలో 98 పరుగులు సమర్పించుకుని వికెట్ దక్కించుకోలేకపోయాడు. ప్రభాత్ జయసూర్య 24 ఓవర్లలో 77 పరుగులిచ్చి గిల్ వికెట్ మాత్రమే తీసుకోలిగాడు. మొదటి రోజు లభించిన ఈ అద్భుత ఆరంభంతో టీమిండియా మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. రెండో రోజు పడిక్కల్, పంత్ ఇదే ఊపును కొనసాగిస్తే శ్రీలంక ముందు భారీ స్కోరు ఖాయంగా కనిపిస్తోంది.


# రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై బీసీసీఐ బిగ్ అప్‌డేట్




ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ చివరి మ్యాచ్‌లో రోహిత్ శర్మ అద్భుతమైన సెంచరీతో విమర్శకుల నోళ్లు మూయించారు. ఆ ఇన్నింగ్స్ తర్వాత కూడా 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆయన ఆడతారా లేదా అనే చర్చలు ఆగడం లేదు. హిట్ మ్యాన్ మళ్లీ మైదానంలో ఆడుతూ కనిపిస్తారా అనే ఆందోళన అభిమానుల్లో నెలకొంది. అయితే సెప్టెంబర్ 2026లో వెస్టిండీస్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు రోహిత్‌ను ఎంపిక చేయనున్నట్లు సమాచారం రావడంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు.మరో అవకాశం వెనుక అసలు వ్యూహంరోహిత్ శర్మ భవిష్యత్తుపై చీఫ్ సెలెక్టర్లు, బీసీసీఐ పెద్దల మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఆయనను జట్టు నుంచి తప్పించే కంటే తన సత్తా నిరూపించుకోవడానికి మరో అవకాశం ఇవ్వడమే సరైనదని నిర్ణయించారు. 2027 వరల్డ్ కప్ దృష్ట్యా వెస్టిండీస్ సిరీస్‌లో రోహిత్ ప్రదర్శన అత్యంత కీలకం కానుంది. ఆయన అనుభవం, ఆక్రమణ శైలి బ్యాటింగ్ జట్టు విజయాలకు ఎంతగానో ఉపయోగపడతాయని యాజమాన్యం భావిస్తోంది.రిటైర్మెంట్ పుకార్లకు చెక్ పెట్టిన సెంచరీఇంగ్లాండ్ పర్యటన సమయంలో రోహిత్ వన్డేలకు వీడ్కోలు చెప్తారనే వార్తలు పెద్ద ఎత్తున వినిపించాయి. యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడం కోసం ఆయనను పక్కన పెడతారని, లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్ ఆయనకు చివరి వన్డే కావచ్చునని ప్రచారం జరిగింది. అలాంటి ప్రచారాలకు బ్యాట్‌తోనే సమాధానమిచ్చిన రోహి త్, క్లిష్ట సమయంలో సంచలన సెంచరీ సాధించి పెద్ద మ్యాచ్‌లలో తన ప్రాధాన్యత ఏంటో స్పష్టం చేశారు.ప్రతి సిరీస్ ఒక పరీక్షేసెలెక్టర్ల ఆలోచనలు ఎలా ఉన్నా, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా రోహిత్‌కు సపోర్టుగా నిలిచినట్లు వార్తలు వస్తున్నాయి. రోహిత్ భవిష్యత్తు ప్రణాళికల్లో ఉన్నంతవరకు జట్టులోనే కొనసాగుతారని ఆయన స్పష్టం చేశారు. రాబోయే ప్రతి సిరీస్‌లో రోహిత్ ఫామ్‌ను నిశితంగా పరిశీలించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ హిట్ మ్యాన్ కెరీర్‌కు ఎంతో ముఖ్యమైనదిగా మారనుంది.

## వడ్రా నువ్వు.. మా కపిల్ దేవ్ ఆల్ టైమ్ రికార్డునే బద్దలుకొట్టావ్‌గా!





ఆస్ట్రేలియాకు చెందిన నిప్పులు చెరిగే బౌలర్ మిచెల్ స్టార్క్ టెస్ట్ క్రికెట్‌లో అరుదైన మైలురాయిని చేరుకున్నారు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ రెండో రోజు ఆటలో బంగ్లాదేశ్ బ్యాటర్ లిటన్ దాస్ వికెట్ తీయడం ద్వారా తన ఖాతాలో 435వ టెస్ట్ వికెట్‌ను జమ చేసుకున్నాడు. దీనితో భారత మాజీ కెప్టెన్, 1983 ప్రపంచకప్ విజేత కపిల్ దేవ్ (434 వికెట్లు) రికార్డును అధిగమించి చరిత్ర పుటల్లో తన పేరును లిఖించుకున్నాడు. 11వ స్థానానికి ఎగబాకిన ఆసీస్ స్పీడ్‌స్టర్టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మిచెల్ స్టార్క్ 11వ స్థానానికి చేరుకున్నాడు. ఇప్పటివరకు 12వ స్థానంలో ఉన్న స్టార్క్, కపిల్ దేవ్‌ను వెనక్కి నెట్టి 11వ ర్యాంకును సొంతం చేసుకున్నాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి కపిల్ దేవ్ సమంగా నిలిచిన ఆసీస్ పేసర్, రెండో రోజు తొలి సెషన్‌లోనే ఈ ఘనత సాధించాడు. శ్రీలంక దిగ్గజం ముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లతో ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. డాలే స్టేన్ రికార్డ్‌పై స్టార్క్ కన్నుకపిల్ దేవ్‌ను దాటేసిన స్టార్క్ తదుపరి లక్ష్యం సౌతాఫ్రికా ఫాస్ట్ బౌలింగ్ దిగ్గజం డాలే స్టేన్ రికార్డ్డే. స్టేన్ తన టెస్ట్ కెరీర్‌లో 439 వికెట్లతో ప్రపంచంలోనే 10వ అత్యుత్తమ బౌలర్‌గా నిలిచారు. ఆ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి స్టార్క్‌కు కేవలం 5 వికెట్లు మాత్రమే అవసరం. ప్రస్తుతం స్టార్క్ ఉన్న సూపర్ ఫామ్ చూస్తుంటే ఈ సిరీస్‌లోనే స్టేన్‌ను అధిగమించి టాప్ 10లోకి అడుగుపెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఆల్‌టైమ్ టెస్ట్ వికెట్ల వేటగాళ్లుప్రపంచ టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన టాప్ 15 బౌలర్లలో శ్రీలంక స్పిన్ దిగ్గజం మురళీధరన్ (800), షేన్ వార్న్ (708), జేమ్స్ అండర్సన్ (704), మన అనిల్ కుంబ్లే (619), స్టువర్ట్ బ్రాడ్ (604), నాథన్ లియోన్ (568), గ్లెన్ మెక్‌గ్రాత్ (563), రవిచంద్రన్ అశ్విన్ (537), కోర్ట్నీ వాల్ష్ (519), డాలే స్టేన్ (439) ఉన్నారు. వీరి సరసన ఇప్పుడు స్టార్క్ చేరడం అతని నిలకడైన టాలెంటుకు నిదర్శనం.

# మీరు క్రెడిట్ కార్డ్ ఉపయోగిస్తున్నారా? స్టేట్‌మెంట్ తేదీకి, చెల్లింపు తేదీకి మధ్య ఉన్న తేడా ఏంటి? ఒక్క తప్పుతో భారీ నష్టం!




క్రెడిట్ కార్డ్ ఉపయోగించే వారికి రెండూ చాలా ముఖ్యమైన తేదీలు. అయితే ఈ రెండు ఒకటేనని చాలామంది భావిస్తుంటారు. వాస్తవానికి వీటి మధ్య స్పష్టమైన తేడా ఉంది. ఈ తేడాను తెలుసుకోవడం ద్వారా వడ్డీ, ఆలస్య రుసుములు వంటి అదనపు ఖర్చులను నివారించవచ్చు.మీ క్రెడిట్ కార్డ్ బిల్లు ఎప్పుడు తయారవుతుందో తెలిపే తేదీ.

ఆ బిల్లును ఎప్పటిలోపు చెల్లించాలో తెలిపే చివరి తేదీ.

అంటే బిల్లు తయారయ్యే తేదీ అయితే, ఆ బిల్లుకు చెల్లింపు చేయాల్సిన గడువు. ఈ రెండు తేదీల మధ్య ఉన్న సమయం బిల్లును పరిశీలించడానికి, ఖర్చులను చెక్ చేసుకోవడానికి, చెల్లింపుకు డబ్బును సిద్ధం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది.పెద్ద కొనుగోళ్లకు కూడా ఉపయోగపడుతుంది:మీ కార్డ్ఎప్పుడు వస్తుందో తెలుసుకోవడంవల్ల పెద్ద కొనుగోళ్లను ప్లాన్ చేసుకోవచ్చు. సాధారణంగా స్టేట్‌మెంట్ తయారైన వెంటనే చేసే కొనుగోలు తదుపరి బిల్లింగ్ సైకిల్‌లోకి వెళ్లే అవకాశం ఉంటుంది. దీంతో ఆ ఖర్చును చెల్లించడానికి ఎక్కువ సమయం లభించవచ్చు. అయితే ప్రతి బ్యాంకు, క్రెడిట్ కార్డ్ జారీ సంస్థకు బిల్లింగ్ సైకిల్, చెల్లింపు నిబంధనలు వేర్వేరుగా ఉండవచ్చు. అందుకే మీ కార్డ్ స్టేట్‌మెంట్‌లో ఇచ్చిన తేదీలు, షరతులను తప్పనిసరిగా పరిశీలించాలి.పేమెంట్ డ్యూ డేట్ ఎందుకు చాలా ముఖ్యం?రెండు తేదీలను గమనించడం అవసరమే అయినప్పటికీ, ఇఖ్‌వకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. గడువు తేదీలోపు మొత్తం బకాయిని చెల్లించకపోతే వడ్డీ, లేట్ పేమెంట్ ఛార్జీలు పెరగవచ్చు. కేవలంచెల్లించి మిగిలిన మొత్తాన్ని బకాయిగా ఉంచితే, ఆ మొత్తంపై వడ్డీ భారం పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే వీలైనంత వరకు మొత్తం బకాయిని గడువులోపు చెల్లించడం మంచిదిక్రెడిట్ కార్డ్ బిల్లును ఎలా నిర్వహించాలి?

ముందుగా మీ తెలుసుకోండి.

ప్రతి నెల బిల్లులో ఏ లావాదేవీలు ఉన్నాయో పరిశీలించండి.


ను క్యాలెండర్ లేదా రిమైండర్‌లో పెట్టుకోండి.

వీలైనంత వరకు మొత్తం బకాయిని గడువులోపు చెల్లించండి.

పెద్ద కొనుగోళ్లు చేసే ముందు మీ బిల్లింగ్ సైకిల్‌ను అర్థం చేసుకోండి.

మొత్తానికి.. మీ బిల్లు ఎప్పుడు తయారవుతుందో చెబుతుంది. ఇఖ్‌వ మాత్రం ఆ బిల్లును ఎప్పటిలోపు చెల్లించాలో చెబుతుంది. ఈ రెండు తేదీలను సరిగ్గా అర్థం చేసుకుని క్రెడిట్ కార్డ్‌ను ఉపయోగిస్తే అనవసరమైన వడ్డీ, లేట్ ఫీజులు వంటి ఖర్చులను తగ్గించుకోవచ్చు.

# కేవలం రూ.50 వేలు ఖర్చు పెడితే చాలు నెలకు రూ.60 వేల సంపాదన.



వ్యాపారం అంటే లక్షలు, కోట్లతో కూడుకున్న పని అని చాలామంది పొరపాటు పడుతుంటారు. మీరు బిజినెస్ స్టార్ట్ చేయాలంటే లక్షలు, కోట్లు అవసరం లేదు. తక్కువ పెట్టుబడితో మొదలుపెట్టగలిగే వ్యాపారాలు చాలానే ఉన్నాయి. మీ దగ్గర రూ.50 వేలు ఉన్నా మంచి వ్యాపారం ప్రారంభించి అధిక ఆదాయం పొందవచ్చు. సరైన ప్లానింగ్ తెలివి, హార్డ్ వర్డ్ చేసే తత్వం ఉంటే బాగా డబ్బులు సంపాదించవచ్చు. బిజినెస్ స్టార్ట్ చేసిన తక్కువ సమయంలోనే డబ్బులు మీ చేతిలోకి వస్తాయి. రూ.50 వేలలో మొదలుపెట్టగలిగే ఐదు బెస్ట్ బిజినెస్‌ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

హోమ్ ఫుడ్ బిజినెస్

ఫుడ్ బిజినెస్ చేయాలంటే రూమ్ అవసరం లేదు. కేవలం మీ వంటిట్లోనే ఆహార పదార్థాలు వండి విక్రయించవచ్చు. ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులకు మీరు విక్రయించి డబ్బులు సంపాదించవచ్చు. రోజుకు మీరు 30 నుంచి 50 మందికి అందించినా నెలకు రూ.60 వేల వరకు సంపాదించవచ్చు. ఖర్చులు పోను మీకు రూ.30 వేల వరకు మిగులుతాయి. అయితే కిరాణా సరుకులకు రూ.15 వేలు, ప్యాకింగ్ మెటీరియల్స్‌కు రూ.10 వేలు, డెలివరీ రూ.15 వేలు ఖర్చు అవుతుంది. ఇక వంట పాత్రలకు రూ.10 వేలు అవుతుంది. రూ.50 వేల ఖర్చుతో మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేయవచ్చు.

ఇక మొబైల్ యాక్సెసరీస్ విక్రయం

మొబైల్ ఛార్జర్లు, ఇయర్ ఫోన్లు, పవర్ బ్యాంక్, టెంపర్డ్ గ్లాస్ వంటివి విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు. ఎక్కువగా విక్రయాలు జరిగితే నెలకు రూ.25 నుంచి రూ.40 వేల వరకు మీరు సంపాదించవచ్చు. స్టాక్ ఖర్చు రూ.35 వేలు, షెల్ఫ్ రూ.10 వేలు, ప్రచారానికి రూ.5 వేలు ఖర్చు అవుతుంది.

ప్రింటింగ్, జిరాక్స్

జారాక్స్, లామినేషన్, కలర్ ప్రింట్, స్పైరల్ బైండింగ్ వంటి వాటి ద్వారా మీరు డబ్బులు సంపాదించవచ్చు. స్కూల్స్, కాలేజీలు, ఆఫీసుల దగ్గర మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేస్తే డబ్బులు ఎక్కువగా వస్తాయి. నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు సంపాదించవచ్చు. ప్రింటర్‌కు రూ.20 వేలు, కంప్యూటర్ రూ.20 వేలు, పేపర్, ఇంక్ రూ.10 వేలు ఖర్చు అవుతుంది.

నేచురల్ ప్రొడక్ట్స్ అమ్మకం

రాగి పిండి, కారం పొడి, సజ్జ పిండి, పసుపు, ఆర్గానిక్ బెల్లం, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ వంటి వాటివి విక్రయించే ఆదాయ పొందవచ్చు.

# పోస్టాఫీసులో టాప్ 5 సేవింగ్స్ స్కీమ్ గురించి మీకు తెలుసా..?




ఆర్థిక భద్రత, వృద్ధి కోసం ప్రభుత్వ మద్దతుగల, సురక్షితమైన పెట్టుబడి ఎంపికలు ఎల్లప్పుడూ ప్రాధాన్యతను పొందుతాయి. పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను అందిస్తుంది. ఇవి పౌరులకు సంపదను పెంపొందించుకోవడా నికి, పన్ను ప్రయోజనాలను పొందడానికి, స్థిరమైన ఆదాయాన్ని సంపాదించడానికి, భవిష్యత్ ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి సహాయపడతాయి. ఈ వ్యాసం టాప్ 5 పోస్ట్ ఆఫీస్ పథకాలను వివరంగా తెలుసుకుం దాం. అందులో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ , కిసాన్ వికాస్ పత్ర , సుకన్య సమృద్ధి యోజన , పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ , సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ ్రాఖీ అనేది 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. ఈ ఖాతా ను బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఎవరైనా భారతీయ పౌరులు తెరవవచ్చు (ఎన్ఆర్ఐలు మినహా). ఇది సంవత్సరానికి కనీసం రూ.500 నుండి గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది. ప్రస్తుత వడ్డీ రేటు సాధారణంగా 7.1% ఉంటుంది. పీపీఎఫ్ ముఖ్యమైన ప్రయోజనం ట్రిపుల్ జు (ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్) పన్ను ప్రయోజనం. సెక్షన్ 80జ కింద రూ.1,50,000 వరకు పెట్టుబడులకు పన్ను మినహాయింపు లభిస్తుంది. సంపాదించిన వడ్డీ, అలాగే మెచ్యూరిటీ మొత్తం పూర్తిగా పన్ను రహితం. 15 సంవత్సరాల తర్వాత, రూ.1,50,000 వార్షిక పెట్టుబడితో రూ.40 లక్షలకు పైగా రాబడిని పొందవచ్చు. 4వ ఆర్థిక సంవత్సరం నుండి రుణాలు తీసుకోవచ్చు. 6వ ఆర్థిక సంవత్సరం నుండి పాక్షిక ఉపసంహరణలు అనుమతి ఉంటుంద్రూ పథకం మీ పెట్టుబడిని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఉంటుంది. కనీస పెట్టుబడి రూ.1,000, గరిష్ట పరిమితి లేదు. ప్రస్తుత వడ్డీ రేటు 7.5% కాగా, పెట్టుబడి మొత్తం 115 నెలల్లో రెట్టింపు అవుతుంది. ఈ పథకం 80జ పన్ను ప్రయోజనం కిందకు రాదు. సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. దీర్ఘకాలికంగా తమ డబ్బు రెట్టింపు కావాలనుకునే వారికి ఖఙూ ఒక ఆకర్షణీయమైన ఎంపిక.3. సుకన్య సమృద్ధి యోజన 1, జూలై 1, అక్టోబర్ 1, జనవరి 1న) నేరుగా పెట్టుబడిదారుడి బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఉదాహరణకు రూ.30 లక్షల పెట్టుబడిపై ప్రతి మూడు నెలలకోసారి రూ.61,500 వడ్డీ లభిస్తుంది. సెక్షన్ 80జ కింద పన్ను ప్రయోజనాలు కూడా అందు బాటులో ఉన్నాయి, కానీ సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. ఈ పోస్ట్ ఆఫీస్ పథకాలు వివిధ ఆర్థిక అవసరాలు, వయస్సు వర్గాలకు అనుగుణంగా రూపొందించారు. పెట్టుబడిదారులు తమ లక్ష్యాలు, రిస్క్ ు సరిపోయే పథకాన్ని ఎంచుకోవడా నికి ప్రతి పథకం లక్షణాలను జాగ్రత్తగా పరిశీలించాలి.

# అయ్యో ఎంత పనైంది.. శ్రీలీల సినిమా ఆగిపోయిందా.!!

యంగ్ సెన్సేషన్ శ్రీలీల హిట్ కొట్టి చాలా కాలం అవుతుంది. వరుసగా సినిమాలు చేస్తున్నా హిట్స్ మాత్రం అందుకోలేకపోతుంది. పెళ్లి సందడి సినిమాతో కథానాయికగా తెరంగేట్రం చేసిన ఆమె.. ధమాకా మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అందం, అభినయంతోపాటు ఎనర్జీటిక్ డ్యాన్స్ తో ఆకట్టుకుంది. దీంతో తెలుగులో వరుస అవకాశాలు అందిపుచ్చుకుంది. ఓవైపు స్టార్ హీరోలకు జోడిగా నటిస్తూనే.. మరోవైపు కుర్రహీరోలస సరసన నటించింది. అయితే కొన్నాళ్లుగా ఈ బ్యూటీ నటించిన చిత్రాలు తెలుగులో ఫ్లాప్ అవుతున్నాయి. దీంతో ఇప్పుడు ఈ బ్యూటీ సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. అయితే వరుసగా ఫ్లాపులు వస్తున్నప్పటికీ శ్రీలీల డిమాండ్ మాత్రం తగ్గడం లేదు. తెలుగుతో పాటు తమిళ్, హిందీలోనూ సినిమాలు చేస్తుంది. ఇటీవలే పరాశక్తి సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. శివకార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది.తెలుగులో ఈ అమ్మడు ఇప్పటివరకు పది సినిమాల్లో నటించింది. వాటిలో హిట్ అయినవి రెండే రెండు సినిమాలు అందులో ఒకటి ధమాకా అయితే మరొకటి భగవంత్ కేసరి సినిమా.. అయితే భగవంత్ కేసరి సినిమా బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా కూడా ఫ్లాప్ అయింది. ప్రస్తుతం శ్రీలీల అవకాశాల కోసం ఎదురుచూస్తుంది.ప్రస్తుతం హిందీలో కార్తిక్ ఆర్యన్ సరసన ఓ లవ్ స్టోరీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదివరకే ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్స్, సాంగ్స్ రిలీజ్ అయ్యాయి. ఈ సినిమా గురించి ఇప్పటివరకు బాలీవుడ్ లో చాలా వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఈ సినిమా గురించి ఎలాంటి న్యూస్ రావడంలేదు. సినిమా గురించిన ఎలాంటి అప్డేట్స్ లేవు. దాంతో ఈ సినిమా ఆగిపోయిందా అని అనుమానాలు బీటౌన్ లో మొదలయ్యాయి. దాంతో ఈ సినిమా గురించి ఇప్పుడు ఓ క్రేజీ న్యూస్ బాలీవుడ్ లో వైరల్ అవుతుంది. ముంబైలో జరుగుతున్న కొత్త షెడ్యూల్‌లో జాయిన్ అయిందని టాక్. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది.




# ఆ హీరోని గట్టిగా కౌగిలించుకున్నా..

తెలుగు సినీ ప్రేక్షకులకు సుపరిచితమైన నటి మీనా. ఎన్నో సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. విక్టరీ వెంకటేష్‌తో తన కెరీర్ ప్రయాణం, చంటి సినిమాలోని మరచిపోలేని జ్ఞాపకాలు, అలాగే దృశ్యం 2 సీక్వెల్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. వెంకటేష్‌తో కలిసి చేసిన ప్రతీ సినిమా విజయవంతమైందని, వారి కాంబినేషన్ ఎల్లప్పుడూ ప్రేక్షకుల మన్ననలు పొందిందని తెలిపారు మీనా. వెంకటేష్ తన అభిమాన వ్యక్తులలో, నటులలో ఒకరని మీనా తెలిపారు. చంటి సినిమా సమయంలో వెంకటేష్ అప్పటికే ఒక సూపర్ స్టార్ కాగా, తాను అప్పుడే పరిశ్రమకు వచ్చిన కొత్త నటిని అని గుర్తు చేసుకున్నారు. ఆ రోజుల్లో తాను చాలా ఇంట్రావర్ట్ అని, మాట్లాడటానికి భయపడేదాన్నని, పెద్ద నటులు, దర్శకులు ఉన్నారనే భయంతో తన అభిప్రాయాలను వ్యక్తపరచడానికి సందేహించేదాన్నని చెప్పారు.కాలక్రమేణా, అనేక సినిమాలు చేసిన తర్వాత, వెంకటేష్‌తో ఆమెకు ఒక సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడిందని, అది ఇప్పుడు ఒక బలమైన స్నేహంగా మారిందని వివరించారు. ఈ ప్రయాణం వెంకటేష్ తన ఎదుగుదలను, టీనేజ్ నుంచి పెళ్లి, తల్లిగా మారడం వంటి ప్రతి దశను చూశారని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి అనుబంధం ఉన్న వ్యక్తితో, స్నేహితుడితో పనిచేయడం వల్ల పని వాతావరణం మరింత ఆనందంగా, హ్యాపీగా ఉంటుందని మీనా అన్నారు. "దృశ్యం 1", "దృశ్యం 2" వంటి సినిమాలలో వెంకటేష్‌తో మళ్లీ పనిచేయడం చాలా సంతోషాన్నిచ్చిందని ఆమె తెలిపారు."చంటి" సినిమాలోని ఒక భావోద్వేగ సన్నివేశం "పావురానికి పంజరానికి" పాట తర్వాత, వెంకటేష్‌ను కౌగిలించుకునే క్లైమాక్స్ సన్నివేశం గురించి మీనా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆ సన్నివేశం సినిమాలో చాలా కీలకమైందని, దానిని సమర్థవంతంగా చేయాలని తీవ్ర ఒత్తిడికి గురయ్యానని చెప్పారు. దాంతో వెంకీని గట్టిగా కౌగిలించుకున్నా.. ఆ సమయంలో తాను చాలా భయపడ్డానని, నెర్వస్‌గా ఉన్నానని, ప్రేక్షకులకు అది కరెక్ట్ గా వెళ్లాలని కోరుకున్నా అని తెలిపారు. ఆ సీన్ చేస్తున్నప్పుడు తాను మరీ ఓవర్‌గా నటించానా, ఆయన ఏమనుకుంటారు అని ఆందోళన చెందానన్నారు. అయితే, నటిగా తన ప్రయాణంలో అది ఒక పాఠం నేర్పిందని, ఒక పాత్రకు అవసరమైనంత ఉద్రేకంగా లేదా వైల్డ్‌గా నటించడం తప్పుకాదని తర్వాత అర్థమైందని మీనా వివరించారు. బాగా నటించాలనే ఆలోచన మాత్రమే ఉండాలి తప్ప, ఇతరులు ఏమనుకుంటారోనని భయపడకూడదని అప్పుడు గ్రహించానన్నారు.




# ఫ్యామిలీ సినిమాలకు ప్రేక్షకులు మళ్ళీ లైఫ్ ఇచ్చారు



తమిళ అగ్ర కథానాయకుడు సూర్య నటించిన తాజా చిత్రం 'విశ్వనాథ్ & సన్స్'. ప్రతిభ గల దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మమితా బైజు కథానాయికగా నటించారు. రాధిక శరత్‌కుమార్, రవీనా టాండన్ కీలక పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు.


సహజమైన హాస్యం, సున్నితమైన భావోద్వేగాలతో హృదయాన్ని హత్తుకునే కుటుంబ కథా చిత్రంగా ఆగస్టు 14, 2026న థియేటర్లలో అడుగుపెట్టిన 'విశ్వనాథ్ & సన్స్' సినిమాకి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రధాన తారాగణం అద్భుతమైన నటన, వెంకీ అట్లూరి రచనలోని బలం, సాంకేతిక నిపుణుల పనితీరు.. ఇలా అన్ని అంశాలు చక్కగా కుదిరి 'విశ్వనాథ్ & సన్స్'ను గొప్ప చిత్రంగా మలిచాయి. అందుకే ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తూ, వసూళ్ళ వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం, హైదరాబాద్ లోని ఐటీసీ కోహినూర్ లో సక్సెస్ ప్రెస్ మీట్ నిర్వహించి తమ సంతోషాన్ని పంచుకోవడంతో పాటు, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకులు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొనడం విశేషం.హీరో సూర్య మాట్లాడుతూ.. "మీరు చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు చెప్పడానికి మాటలు కూడా సరిపోవడం లేదు. త్రివిక్రమ్ గారు ఈ వేడుకకు రావడం చాలా సంతోషంగా ఉంది. ఆయన రాకతో ఇది మరింత ప్రత్యేకంగా మారింది. త్రివిక్రమ్ గారి ఆశీస్సులు,

# నాన్నలానే నన్ను కూడా ఆశీర్వదించండి



తెలుగు ఆడియెన్స్ గుండెల్లో చెరగని ముద్ర వేసిన నటుడు శ్రీహరి. స్టంట్ మాస్టర్‌గా కెరీర్ మొదలు పెట్టిన ఆయన ఆ తర్వాత నటుడిగా అంచెలంచెలుగా ఎదిగారు. విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హీరోగా, నిర్మాతగా సత్తా చాటారు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు పొందారు. కెరీర్ ప్రారంభంలో ఎక్కువగా విలన్ పాత్రలతోనే ఫేమస్ అయిన శ్రీహరి ఆ తర్వాత హీరోగానూ సక్సెస్ అయ్యారు. ముఖ్యంగా పవర్ ఫుల్ పోలీస్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయారు. హీరోగా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు శ్రీహరి. ఆయన మరణం తెలుగు ప్రేక్షకులు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. నేడు ఆగస్ట్ 15 శనివారం శ్రీహరి జయంతి. ప్రతీ ఏడాదిలాగానే ఆయన జయంతిని బాచుపల్లిలోని మండపం దగ్గర ఘనంగా నిర్వహించారు.ఇదే ప్రాంతంలోనే శ్రీహరి కుమార్తె అక్షర స్మారక ప్రాంతం కూడా ఉంటుంది. శ్రీహరి జయంతి నిర్వహణ కార్యక్రమంలో శాంతి శ్రీహరి, హీరో మేఘాంశ్ శ్రీహరి, శశాంక్ శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. హీరో మేఘాంశ్ శ్రీహరి మాట్లాడుతూ "ఈరోజు నాన్నగారి 62వ బర్త్ డే. ఆయన జయంతిని నిర్వహించాం. ఈ మండపంలోనే చెల్లి అక్షరకు చెందిన స్మారకం కూడా పక్కనే ఉంటుంది. నాన్నగారి జయంతి సందర్భంగా నేను నటించిన ఆస్మాన్ సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. నాన్నగారికి అందరూ ఆశీర్వదించినట్లే నన్ను కూడా ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. అందరికీ విష్ యు హ్యాపీ ఇండిపెండెన్స్ డే" అన్నారు.శాంతి శ్రీహరి మాట్లాడుతూ "ఈరోజు బావ(శ్రీహరి) 62వ పుట్టినరోజు. ఆయన ఈరోజు మన మధ్య లేకపోయినా ఎప్పటికీ మన హృదయంలోనే ఉంటాడు. అలాగే అందరికీ సాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు" అన్నారు.

# అవెంజర్స్: డూమ్స్‌డే.. దుమ్మురేపుతున్న న్యూ ప్రోమో..!



మార్వెల్ స్టూడియోస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న 'అవెంజర్స్: డూమ్స్‌డే' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ప్రత్యేక ప్రోమోను మార్వెల్ స్టూడియోస్ విడుదల చేసింది. ఌ23: ది అల్టిమేట్ డిస్నీ ఫ్యాన్ ఈవెంట్‌లో ఈ ప్రోమోను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మార్వెల్ స్టూడియోస్ అధ్యక్షుడు కెవిన్ ఫైజీతో పాటు ఆస్కార్ అవార్డు విజేత రాబర్ట్ డౌనీ జూనియర్, క్రిస్ ఎవాన్స్, హేలీ అట్వెల్ వేదికపై ఈ ప్రత్యేక ప్రోమోను ఆవిష్కరించారు. ఈ ప్రోమోలో రాబర్ట్ డౌనీ జూనియర్ విక్టర్ వాన్ డూమ్/డాక్టర్ డూమ్ పాత్రలో కనిపించారు. ఇప్పటివరకు ఐరన్ మ్యాన్‌గా ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన రాబర్ట్ డౌనీ జూనియర్, ఇప్పుడు వీజఖలో అత్యంత శక్తివంతమైన విలన్‌గా కనిపించనుండటం ఆసక్తిని పెంచుతోంది.ప్రోమోలో సూ స్టార్మ్ పాత్రలో నటిస్తున్న వెనెస్సా కిర్బీ, డాక్టర్ డూమ్ విలన్‌గా మారే కథకు సంబంధించిన కీలక అంశాలను పరిచయం చేస్తున్నట్లు కనిపిస్తోంది. అలాగే డాక్టర్ డూమ్, థోర్ మధ్య భారీ పోరాటానికి సంబంధించిన సంకేతాలు కూడా ప్రోమోలో చూపించారు.

# ఆ సినిమా ఫ్లాప్‌తో నా ఆలోచన పూర్తిగా మారిపోయింది



ఒక సినిమా ఫ్లాప్ అయినప్పుడు అది దర్శకుల ఆలోచనలను, సినిమా తీసే విధానాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ ఓ ఇంట్రెస్టింగ్ సినిమా తెరకెక్కిస్తున్నాడు. ఇటీవలే ఆ సినిమాను అనౌన్స్ చేశారు ఆర్జీవీ. ఇక ఆర్జీవీ చేసే వ్యాఖ్యలు సంచలనంగా మారుతుంటాయి. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆర్జీవీ మాట్లాడుతూ.. ముఖ్యంగా, ఒక ఫెయిల్యూర్ తర్వాత తన దృక్పథం ఎలా మారిపోయిందో ఆయన ఆసక్తికరంగా వివరించారు. సినిమా విజయం కేవలం స్టార్ కాంబినేషన్లపైనే ఆధారపడదనే వాస్తవాన్ని ఆయన వివరించారు.ఈ ఇంటర్వ్యూలో ఆర్జీవీ ఒక ఆసక్తికరమైన ఉదాహరణను ప్రస్తావించారు. "బాహుబలి" సినిమా నిర్మాణ సమయంలో శివగామి పాత్ర కోసం మొదట శ్రీదేవికి ఆఫర్ వచ్చిందని దర్శకుడు రాజమౌళి వెల్లడించారు. అయితే, ఒక పెద్ద స్టార్ ను తీసుకురావడం వలన అయ్యే ఖర్చులు, ఇతర అంశాల కారణంగా శ్రీదేవిని కాకుండా రమ్యకృష్ణను ఎంచుకోవలసి వచ్చిందని రాజమౌళి పేర్కొన్నారు. చివరకు, రమ్యకృష్ణ ఆ పాత్రకు ప్రాణం పోసి, ఆ పాత్ర కోసమే ఆమె పుట్టారన్నంత అద్భుతంగా నటించారని ఆర్జీవీ గుర్తుచేశారు.సరైన పాత్రకు సరైన నటుడిని ఎంచుకోవడం చాలా ముఖ్యమని వివరించారు. ఒక సినిమా ఫ్లాప్ తర్వాత తాను నేర్చుకున్న ముఖ్యమైన పాఠాలలో ఇది


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com